RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 16 ఏప్రిల్ 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:267

# విద్యుత్ మౌలిక వసతుల విస్తరణతో పేదల అభివృద్ధి

## భట్టీ విక్రమార్క

వార్తా 2 లో

గ్రామీణా విద్యుత్ సరఫరా మెరుగుదలకు సబ్‌స్టేషన్లు కీలకం

పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అదనపు విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణం

నిరుపేదలకు ప్రభుత్వ భూముల్లో ఇంటి పట్టాల పంపిణీకీ హామీ

మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీలేని రుణాలు సంక్షేమ పథకాల అమలు

సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన

## డీప్యూటీ సీఎం మంత్రి పొంగులేటీ



# మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా మద్దతు

## రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: మహిళా రిజర్వేషన్లపై కేంద్రం తీరును రాహుల్ గాంధీ తప్పుబట్టారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న సవరణ కేవలం అధికారం కోసమేనని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా మద్దతు ఇస్తుందని తేల్చి చెప్పారు. బుధవారం బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కుల గణన లేకుండా మహిళా రిజర్వేషన్ల అమలులో పారదర్శకత ఉండదని అభిప్రాయపడ్డారు. చిన్న రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడటమే తమ లక్ష్యమన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కుట్ర జరుగుతోందన్నారు. కుల గణన డేటాను విస్మరించడం అంటే బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటాను దొంగిలించడమేనని అన్నారు. దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలకు అన్యాయం జరిగితే సహించబోమని హెచ్చరించారు.సీఎం చంద్రబాబుపై అనుచిత పోస్టులు.. వైసీపీ నేత గిరీశ్ కుమార్

కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేష్ మాట్లాడుతూ.. 'మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. మహిళా రిజర్వేషన్లను 2023లోనే అమలు చేయమని కోరాం. మా విజ్ఞప్తిని ఏమాత్రం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఓటమి నిర్ధారణ కావడంతో, అర్ధాంతరంగా ఈ బిల్లును ప్రవేశపెట్టాలని అధికార బీజేపి భావిస్తోంది. డీ లిమిటేషన్ ద్వారా నార్త్, ఈస్ట్, సౌత్, చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది. లోక్‌సభ 543 స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలి. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకిస్తాము' అని అన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. 'మహిళా రిజర్వేషన్లకు మేము వ్యతిరేకం కాదు. ప్రభుత్వం తెచ్చిన విధానమే తప్పు. రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తెరపైకి తెచ్చింది. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. అస్సాం, జమ్మూ కాశ్మీర్‌లో జరిగినట్లే నియోజకవర్గాల విభజనలో అవకతవకలకు కేంద్రం యత్నిస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలులో జాప్యం చేయడానికే కేంద్రం సాకులు వెతుకుతోంది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా విపక్షాలన్నీ ఐక్యంగా పోరాడతాయి' అని అన్నారు.

# పల్లె ప్రజల కోసం 62 అన్న క్యాంటీన్లు ప్రారంభం...

## పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి అన్న చంద్రబాబు

పల్నాడు జిల్లా ధరణికోటలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 62 గ్రామీణ ప్రాంతాల్లో క్యాంటీన్ల ఏర్పాటు

పేదల ఆకలి తీరినప్పుడే అది నిజమైన అభివృద్ధి అని వ్యాఖ్య

గత ప్రభుత్వం అన్నదానాన్ని అడ్డుకుందని తీవ్ర విమర్శలు

రాష్ట్రంలో 269కి చేరిన అన్న క్యాంటీన్ల మొత్తం సంఖ్య



పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎంత అభివృద్ధి సాధించినా పేదలకు పట్టెడన్నం లేకపోతే అది వృధా అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నార్తుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని ధరణికోటలో ఏర్పాటు చేసిన గ్రామీణ అన్న క్యాంటీన్‌ను ఆయన కార్మికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.5 వెచ్చించి టోకెన్ కొనుగోలు చేసి, అక్కడి కార్మికులతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు, క్యాంటీన్‌కు వచ్చిన పేదలకు, కార్మికులకు ఆయనే స్వయంగా వడ్డించారు.

ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, "పేదవాడి ఆకలి తీర్చడానికే ప్రజా ప్రభుత్వం అన్న క్యాంటీన్లు తెచ్చింది. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రతకు నాంది పలికారు. అదే స్ఫూర్తితో సంక్షేమాన్ని కొనసాగిస్తున్నాం" అని అన్నారు. 2024లో అధికారంలోకి రాగానే తొలుత పట్టణాల్లో, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. కొత్తగా 62 గ్రామీణ క్యాంటీన్లు ప్రారంభం కావడంతో, రాష్ట్రంలో మొత్తం క్యాంటీన్ల సంఖ్య 269కి చేరిందని, త్వరలో మరో 5 సిద్ధమవుతాయని వివరించారు.

అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రోజూ 2.10 లక్షల మంది ఆకలి తీర్చుకుంటున్నారని, దీనికోసం ప్రభుత్వం రోజుకు రూ.54 లక్షలకు పైగా ఖర్చు చేస్తోందని సీఎం తెలిపారు. నాణ్యమైన భోజనం అందించడంలో అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలను ఆయన అభినందించారు. కొత్తగా ప్రారంభించిన క్యాంటీన్ల నిర్మాణానికి రూ.43 కోట్లు, వాటి నిర్వహణకు ఏడాదికి అదనంగా రూ.58 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. "గత పాలకులు అన్న క్యాంటీన్లను మూసివేసి పేదల పొట్టగొట్టారు. వారికి విధ్వంసం, హింస, కూల్చడం మాత్రమే తెలుసు. అందుకే ఆ పార్టీ పేరును 'గొడ్డలి పార్టీ'గా మార్చుకోవాలి. ఒక రాజకీయ పార్టీగా ఉండే అర్హతను వైసీపీ కోల్పోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రవీణ్, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ బాధితులకు సత్వరమే చికిత్స

## ప్రతి హాస్పిటల్‌లో ప్రత్యేకంగా ఒక బృందం

ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించిన

మంత్రి దామోదర్ రాజనర్సింహ

వేసవి నేపథ్యంలో హాస్పిటళ్లలో ప్రత్యేక ఏర్పాట్లు

అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల ఏర్పాటు

అన్ని వార్డులు, వెయిటింగ్ ఏరియాలో మంచినీటి సౌకర్యం

అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. ప్రభుత్వ దవాఖాన్లలో తాగు నీటి సౌకర్యం, అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్ల ఏర్పాటు, అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు, వడ దెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు హాస్పిటళ్లలో ప్రత్యేక ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఉన్నతాధికారులతో మంత్రి బుధవారం సమీక్ష చేశారు. హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ, డాక్టర్ గౌరవ్ ఉప్పల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎండా కాలం నేపథ్యంలో వడ దెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు తీసుకుంటున్న చర్యలను, హాస్పిటళ్లలో అవుట్ పేషెంట్, ఇన్‌పేషెంట్ల కోసం చేసిన ఏర్పాట్లను అధికారులు మంత్రికి వివరించారు. వడ దెబ్బ బాధితులకు తక్షణమే చికిత్స అందించేందుకు అన్ని హాస్పిటల్స్‌లో ఇప్పటికే ఏర్పాట్లు చేశామని, అవసరమైన మెడిసిన్, ఓఆర్ఎస్ వంటివి అందుబాటులో ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లు, వారి అటెండెంట్లకు, హాస్పిటల్ సిబ్బందికి తాగు నీరు అందుబాటులో ఉంచాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. పెద్ద హాస్పిటల్స్‌లో ప్రతి బ్లాక్‌లో, ప్రతి ఫ్లోర్‌లో డ్రింకింగ్ వాటర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటల్ ఆవరణలో అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నందున ఉక్కపోత సమస్య ఎక్కువ అవుతున్నదని, ఈ నేపథ్యంలో అవుట్ పేషెంట్లకు, ఇన్‌పేషెంట్లకు, హాస్పిటల్ సిబ్బందికి, డాక్టర్లకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఐసీయూలు, అవసరమైన ఇతర వార్డుల్లో ఏసీలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లు రిపేర్ ఉంటే వెంటనే చేయించాలని ఆదేశించారు. అవసరమైతే దాతల సహకారం తీసుకోవాలన్నారు.

మిగతా 2లో

# గోదావరి పుష్కరాల నాటికి భద్రాచల శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం పునరాభివృద్ధి మంత్రి పొంగులేటీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** బుధవారం నాడు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులను ప్రారంభించే నేపథ్యంలో దేవాలయ విస్తరణ కోసం చేసిన భూమి సేకరణ చేసిన ప్రాంతాన్ని మరియు ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి సంబంధిత పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

అనంతరం శ్రీ సీతారామచంద్రుల వారిని దర్శించుకుని శ్రీ సీతారాముల వారి ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం తలంచిన భద్రాచలం దేవాలయ పునరాభివృద్ధి గోదావరి పుష్కరాల నాటికి ఏలాంటి ఆటంకం లేకుండా సకాలంలో పూర్తి కావాలని కోరుకోవడం జరిగింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని సంకల్పంతో మొదటి విడతలో రూ.351 కోట్లు నిధులను విడుదల చేసి, శ్రీరామ నవమి నాడు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది.ప్రధాన ఆలయం చుట్టూ పునరాభివృద్ధి పనులు చేపట్టేందుకు సుమారు ఒక ఎకరం 28 గుంటల భూమిని ప్రభుత్వం ఇప్పటికే సేకరించింది. శాస్త్రోక్తంగా పండితుల సూచనలు , సలహాలు, శిల్పుల నైపుణ్యంతో అద్భుతమైన నిర్మాణాలను చేపట్టడంపై సమీక్షా సమావేశంలో చర్చించాము. రాములవారి దీవెనలతో దేవాలయాన్ని పునరాభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులను చేపడుతోంది. నాణ్యమైన పనులతో, నిర్ణీత సమయంలో, భక్తులకు ఇబ్బంది కలగకుండా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ పునరాభివృద్ధి జరుగుతుంది.

# ప్రజాబలం

16 ఏప్రిల్ 2026 గురువారం


## హైబ్రీడ్ మోడల్ సాధ్యమా....

లోక్‌సభ సీట్ల సంఖ్యను భారీగా పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 850కి పెంచాలని ప్రతిపాదిస్తూ కేంద్రం గురువారం నాడు బిల్లులను ప్రవేశపెట్టనుంది. ఇందులో భాగంగా రాష్ట్రాల నుండి 815 సీట్లు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 35 సీట్లు ఉండేలా ప్రణాళిక రూపొందించారు. రెండు వారాలుగా ఈ విషయంపై రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు సాగుతుండగా, ఎంపీలకు ఈ ముసాయిదా చట్టం ప్రతులను పంపిణీ చేయడంతో ఈ ప్రక్రియ అధికారికంగా ముందడుగు పడింది. రాజ్యాంగంలోని అధికరణ 82 ప్రకారం, ప్రతి జనాభా గణన తర్వాత రాష్ట్రాలకు కేటాయించే లోక్‌సభ సీట్లను జనాభా మార్పులకు అనుగుణంగా సర్దుబాటు చేయాలి. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల విభజన 1971 జనాభా గణన ఆధారంగా జరిగింది. 2001లో చేసిన 84వ రాజ్యాంగ సవరణ ప్రకారం, 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణన వరకు నియోజకవర్గాల సరిహద్దుల మార్పుపై నిషేధం ఉంది. అయితే, తాజా బిల్లులో ఈ నిబంధనను సవరించి, 2011 జనాభా గణన ఆధారంగానే ఈ పునర్విభజన ప్రక్రియను చేపట్టాలని కేంద్రం భావిస్తోంది.మహిళా రిజర్వేషన్ల అమలుతో ఈ డిలిమిటేషన్ ప్రక్రియ ముడిపడి ఉండటం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం ప్రకారం, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33% సీట్లు కేటాయించాల్సి ఉంది. అయితే ఇది జనాభా గణన మరియు డిలిమిటేషన్ తర్వాతే సాధ్యమని ప్రభుత్వం గతంలో పేర్కొంది. తాజా ప్రతిపాదనల ప్రకారం సీట్ల సంఖ్యను 850కి పెంచితే, అందులో సుమారు 270 సీట్లు మహిళలకు రిజర్వ్ అవుతాయి. లోక్‌సభ స్థానాలను దాదాపు 50 శాతం పెంచాలన్న ప్రతిపాదనపై కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ.. ఈ ప్రక్రియ కేవలం అంకగణితంలా కాకుండా రాజకీయంగా అందరికీ సమన్యాయం చేసేలా ఉండాలని కోరింది. ముఖ్యంగా జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలు, కేవలం జనాభా తక్కువగా ఉందన్న కారణంతో పార్లమెంట్‌లో తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోకూడదని సోనియా గాంధీ అభిప్రాయపడ్డారు. ఉత్తరాది రాష్ట్రాలలో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్నందున, సీట్ల పెంపు వల్ల వారికి అదనపు లబ్ధి చేకూరితే దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కినట్లు అవుతుందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పొడిగించిన ప్రభుత్వం, ఈ మూడు రోజుల ప్రత్యేక వ్యవధిలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి లాంటి నేతలు ప్రతిపాదిస్తున్న హైబ్రీడ్ మోడల్, రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తి మారకుండా సీట్లు పెంచే వ్యూహాలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటుందో లేదో వేచి చూడాలి. ఏది ఏమైనా, దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చేసే ఈ డిలిమిటేషన్ ప్రక్రియపై ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ స్థానాలను పెంచే ప్రక్రియను వేగవంతం చేస్తున్న తరుణంలో, స్టాలిన్ దీనిపై తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు.ముఖ్యమంత్రి స్టాలిన్ తన తాజా వీడియో సందేశంలో కేంద్ర ప్రభుత్వానికి తుది హెచ్చరించారు. కేవలం జనాభా ప్రాతిపదికన డిలిమిటేషన్ చేపడితే, దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది కేవలం బెదిరింపు కాదు.. తమిళనాడు ఎన్నడూ చూడని రీతిలో ఒక మహా ఉద్యమాన్ని చూస్తారు. ప్రతి కుటుంబం వీధిలోకి వస్తుంది, రాష్ట్రం మొత్తం స్తంభిస్తుంది అని ఆయన ఘాటుగా హెచ్చరించారు. 1950, 60లలో హిందీ వ్యతిరేక ఉద్యమాల సమయంలో డీఎంకే చూపిన ఉధృతిని మరోసారి దేశం చూస్తుందని ఆయన సంకేతాలిచ్చారు.తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి జనాభాను నియంత్రించాయని, ఇప్పుడు జనాభా తక్కువగా ఉందని పార్లమెంట్‌లో సీట్లు తగ్గించడం అంటే అభివృద్ధి చెందిన రాష్ట్రాలను శిక్షించడమేనని స్టాలిన్ వాదిస్తున్నారు. జనాభా పెంచుకున్న రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు ఇచ్చి, నియంత్రించిన రాష్ట్రాలకు అన్యాయం చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఇది సమాఖ్య స్ఫూర్తిపై దాడి అని, దక్షిణాదిని రాజకీయంగా బలహీనపరిచే కుట్రని స్టాలిన్ అంటున్నారు. ఇండియా కూటమిలో కీలక సభ్యుడైన స్టాలిన్, ఈ విషయంలో కూటమి యొక్క గొంతుకగా మారారు. డిలిమిటేషన్ అనేది కేవలం అంకెల గారడీ కాకూడదని, అది రాజకీయ సమానత్వం కల్పించేలా ఉండాలని కూటమి డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రీడ్ మోడల్ జనాభాతో పాటు జీఎస్‌డిపిని పరిగణనలోకి తీసుకోవడం పై కూటమిలో చర్చ జరుగుతోంది. రాష్ట్రాల మధ్య ఉన్న ఆర్థిక, సామాజిక వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకోకుండా ముందుకు వెళ్తే తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని కూటమి స్పష్టం చేసింది.మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలంటే డిలిమిటేషన్ తప్పనిసరి అని కేంద్రం చెప్పడాన్ని స్టాలిన్ తప్పుబడుతున్నారు. మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ ఆ పేరుతో దక్షిణాది రాష్ట్రాల సీట్ల వాటాను తగ్గించే ప్రయత్నాన్ని సహించబోమని ఆయన స్పష్టం చేశారు. మహిళా కోటాను నియోజకవర్గాల పెంపుతో సంబంధం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన, స్టాలిన్ హెచ్చరికలతో ఈ డిలిమిటేషన్ అంశం కేవలం తమిళనాడుకు పరిమితం కాకుండా మొత్తం దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి సమస్యగా మారుతోంది. ఇప్పటికే కేరళ, కర్ణాటక నేతలతో స్టాలిన్ సంప్రదింపులు జరుపుతున్నారు. కేంద్రం ఏకపక్షంగా ముందడుగు వేస్తే, ఉత్తరాది వర్సెస్ దక్షిణాది అనే భావన దేశ సమగ్రతకు భంగం కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## విద్యుత్ మౌలిక వసతుల విస్తరణతో పేదల అభివృద్ధి....

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**సత్తుపల్లి ప్రతినిధి ఏప్రిల్ 15 ప్రజాబలం** సత్తుపల్లి మండలం డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసియల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడేందుకు ఈ సబ్ స్టేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఎక్కడ కోతలు జరగకుండా అవసరమైన చోట అదనపు విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని తెలిపారు నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలలో ఇంటి పట్టాలు పంపిణీ చేయడం గత కాంగ్రెస్ హయాంలో అనేకసార్లు చేపట్టిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో విస్మరించిందని, భవిష్యత్తులో రేజర్ల గ్రామంలో అర్హులైన నిరుపేదలకు తప్పనిసరిగా ఇంటి పట్టాలు అందిస్తామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వానికి వచ్చే ప్రతి రూపాయి పేద ప్రజల కోసం ఖర్చు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు మహిళలు డ్వాక్రా సంఘాలలో చేరి వడ్డీ లేని రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు. గ్రామంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామానికి అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేస్తుందని పేర్కొన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమం, అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడేద్దుల్లాగా ప్రభుత్వం ప్రజలకు అందిస్తోందని పేర్కొన్నారు ఈ రోజే మూడు కొత్త ఆసుపత్రులను ప్రారంభించడంతో పాటు 4 కొత్త సబ్ స్టేషన్‌లకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. నిన్ననే సత్తుపల్లిలో యంగ్ ఇండియా స్కూల్‌కు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు పేదల సంక్షేమం కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక కార్యక్రమా లను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు ధనికులు సమాజంలో ఎలా జీవిస్తారో అదే స్థాయిలో ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని పేర్కొన్నారు రేజర్ల గ్రామంలోని ప్రభుత్వ భూమిలో లేఅట్ ఏర్పాటు చేసి అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని, స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదన మేరకు ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని మంత్రి హామీ ఇచ్చారు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఈ రోజు డిప్యూటీ సీఎం మంత్రి పొంగులేటి కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే మరో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితా విడుదల అవుతుందని పేర్కొన్నారు. సుమారు 400 మందికి గృహ స్థలాలను కేటాయించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ శ్రీనివాస చారి, తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనుల లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**ప్రజాబలం ప్రతినిధి హనుమకొండ జిల్లా ఏప్రిల్ 15:**ఉపాధి హామీ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ఎక్కువ మంది కూలీలకు ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏప్రిల్,మే నెలలకు సంబంధించిన ఉపాధి హామీ పనుల ప్రగతిపై డిఆర్డిఏ అధికారులు,ఎంపీడీవోలు, ఏపీవోలు,ఈసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఉపాధి హామీ కూలీలకు ఉపాధి కల్పన, పనుల పురోగతి,లక్ష్య సాధనపై సమగ్రంగా చర్చించారు.

సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ కలెక్టర్‌కు వివరాలు అందిస్తూ,జిల్లాకు మూడు లక్షల అరవై ఐదు వేల పని దినాల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు సుమారు డెబ్బై వేల పని దినాలు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేసే విధంగా పనులను వేగవంతం చేయాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఉపాధి పనులను ఉదయం 5 గంటల నుంచి 11 గంటల మధ్య నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలీలకు సౌకర్యవంతమైన వాతావరణంలో పనులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.ఉపాధి హామీ పనుల్లో అధిక సంఖ్యలో కూలీలను భాగస్వామ్యం చేసినందుకు ఎర్రబెల్లి గ్రామానికి చెందిన సీనియర్ మేట్‌ను కలెక్టర్ శాలువాతో సన్మానించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, డిఆర్డిఏ ఏవో శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఈసీలు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ బాధితులకు సత్వరమే చికిత్స ,

### ప్రతి హాస్పిటల్‌లో ప్రత్యేకంగా ఒక బృందం

మొదటి పేజీ తరువాయి

అవగాహనతోనే నివారణ సాధ్యం

వడ దెబ్బ నివారణ కోసం తీసుకుంటున్న చర్యలపై మంత్రి ఆరా తీశారు. వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. హాస్పిటల్స్, బస్ స్టాండ్లు, ఇతర రద్దీ ప్రాంతాలను ఎంపిక చేసుకుని అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన కంటెంట్‌ను రూపొందించి, ప్రజలకు చేరవేయాలన్నారు. ప్రతి సంవత్సరం ఉపాధి హామి కూలీలు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కార్మికులు వడ దెబ్బ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని అవగాహన కార్యక్రమాలు రూపొందించుకోవాలన్నారు. పట్టణాల్లో ఆటోడ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ బాయ్స్, ఇతర గిగ్ వర్కర్లకు వడ దెబ్బపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.

ఎమర్జెన్సీలో డెడికేటెడ్ టీమ్ ఉండాలి:

వడ దెబ్బతో అనారోగ్యం పాలైన వారికి చికిత్స అందించేందుకు ఒక బృందాన్ని హాస్పిటల్ ఎమర్జెన్సీ ఏరియాలో సిద్ధంగా ఉంచాలని మంత్రి సూచించారు. పేషెంట్ వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించేలా ఈ బృందంలోని సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. అవసరమైన మెడిసిన్ కూడా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

జనరేటర్లు సిద్ధంగా ఉండాలి

వేసవి కాలంలో గాలిదుమారాలు, ఈదురు గాలులు, అకాల వర్షాల వలన విద్యుత్ సరఫరాలో ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉంటుందని, ఇలాంటి సమయాల్లో పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా వెంటనే జనరేటర్లు ఆన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాదాపు అన్ని హాస్పిటల్స్‌లో జనరేటర్లు ఉన్నాయని అధికారులు మంత్రికి తెలిపారు. అయితే, వెంటనే వాటి పనితీరును పరిశీలించాలని, అవసరమైన చోట రిపేర్లు, మెయింటనెన్స్ చేయించాలని మంత్రి ఆదేశించారు.

అగ్ని ప్రమాదాల ముప్పు

వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే ముప్పు ఎక్కువగా ఉంటుందని అధికారులను మంత్రి అప్రమత్తం చేశారు. అన్ని హాస్పిటల్స్‌లో అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్ని ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని, ఈ నేపథ్యంలో అన్ని హాస్పిటల్స్‌లో పవర్ కేబుల్స్‌ను వెంటనే చెక్ చేయించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట పాత వైర్ల స్థానంలో, కొత్త వైరింగ్ చేయించాలని సూచించారు. హాస్పిటళ్ల లోపల, బయట గుట్కా నమలడం, స్మోకింగ్, డ్రింకింగ్ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దని మంత్రి ఆదేశించారు. అన్ని హాస్పిటల్స్‌లో ఫైర్ అలార్మ్, స్మోక్ డిటెక్టర్స్ మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు. అవసరమైన చోట కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. మంటలను ఆర్పే యంత్రాలు సరిపడా ఉన్నాయో, లేవో? చూడాలని.. వాటి ఎక్స్‌పైరీ గడువు తేదీలను సైతం చెక్ చేయాలని ఆదేశించారు. మంటలు ఆర్పే యంత్రాల వినియోగంపై హాస్పిటల్ సిబ్బంది, సెక్యూరిటీకి మరోసారి శిక్షణ ఇవ్వాలని ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. ఫైర్ సేఫ్టీ, షార్ట్ సర్క్యూట్‌కు సంబంధించి చేయాల్సిన, చేయకూడని పనుల గురించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమీపంలోని ఫైర్ స్టేషన్ అధికారులతో, హాస్పిటల్ అధికారులు సమన్వయం చేసుకోవాలని, ఫైర్ సేఫ్టీ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని అధికారులకు సూచించారు.

బాధితులకు అండగా ఉండండి.. ప్రజలకు మంత్రి విజ్ఞప్తి:

ఎండలు ముదురుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణుల విషయంలో కుటుంబ సభ్యులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. బయటకు వెళ్లినప్పుడు ఎండదెబ్బ బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగు నీరు తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని, ఎక్కువసేపు ఎండలో ఉండకూడదని సూచించారు. ఒకవేళ ఏదైనా ఇబ్బంది కలిగితే తక్షణమే సమీపంలోని ప్రభుత్వ దవాఖానకు వెళ్లాలన్నారు. తమ చుట్టూ ఉన్నవారిలో ఎవరికైనా వడ దెబ్బ తగిలితే, వెంటనే సమీపంలోని హాస్పిటల్‌కు బాధితున్ని తరలించాలని, 108 అంబులెన్స్‌కు సమాచారం చేరవేయాలని మంత్రి ప్రజలను కోరారు.

# దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తే ఊరుకోం: కేంద్రానికి కేటీఆర్ హెచ్చరిక

**మహిళా రిజర్వేషన్లకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు- కేటీఆర్**

**నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నాం**

**తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఒక "హైబ్రిడ్ ముఖ్యమంత్రి ,రేవంత్ రాజకీయ వైఖరిలో స్థిరత్వం లేదు**

**ఉదయం ఆయన కాంగ్రెస్‌ను ప్రతినిధిగా ఉంటారు, సాయంత్రానికి బీజేపీతో కలిసిపోతారు.**

**హైబ్రిడ్ విధానం ఆయన పాలనలో కూడా కనిపిస్తోంది**

**పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లులో ఉన్న అస్పష్టతలపై కేటీఆర్ ఆందోళన**

**దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ సీట్ల శాతం 24% గానే కొనసాగాలి.**

**దీనిని మార్చే ప్రయత్నం చేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదు**

**దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యంతో ఆడుకుంటే తీవ్రమైన తిరుగుబాటు వస్తుంది**

**కేంద్ర ప్రభుత్వం కేవలం రాజకీయాల మీద కాకుండా, పాలన మరియు ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని సూచన**

**న్యూస్ ఏజెన్సీలతోపాటు ఫిర్జాదిగూడ మీటింగ్ లో మాట్లాడిన కేటీఆర్**

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** మహిళా రిజర్వేషన్ బిల్లుకు భారత్ రాష్ట్ర సమితి (BRS) మొదటి నుంచి చిత్తశుద్ధితో సంపూర్ణ మద్దతు ఇస్తోందని, తమ ప్రభుత్వ హయాంలో మహిళా సాధికారత కోసం అనేక చర్యలు అమలు చేసిన రికార్డు తమకు ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు (కేటీఆర్) స్పష్టం చేశారు. ఈరోజు హైదరాబాద్‌లో మీడియా సంస్థలతో కేటీఆర్ మాట్లాడారు.

కేసీఆర్ గారి నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వడమే కాకుండా, అసెంబ్లీ మరియు కౌన్సిల్‌లో ఏకగ్రీవ తీర్మానాలు కూడా చేసిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు, మార్కెట్ కమిటీల్లో 33% రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా మహిళా సాధికారత పట్ల తమకున్న అచంచలమైన నిబద్ధతను చాటుకున్నామని తెలిపారు.

అయితే, మహిళా రిజర్వేషన్లను నియోజకవర్గాల పునర్విభజన (Delimitation) మరియు రాజ్యాంగ సవరణలతో అనవసరంగా ముడిపెట్టడాన్ని కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించారు. అత్యంత సరళమైన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు సంక్లిష్టం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. "మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయండి. పార్లమెంటులో 543 సీట్లు ఉన్నాయి, అక్కడ వర్తింపజేయండి. తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి, ఇక్కడ కూడా అమలు చేయండి. సీట్ల పెంపు మరియు పునర్విభజనతో ముడిపెట్టి ఎందుకు అయోమయాన్ని సృష్టిస్తున్నారు?" అని ఆయన నిలదీశారు.

రాజ్యాంగ విధివిధానాల ప్రకారం మొదట జనగణన (జవఅంబం), తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, ఆ తర్వాతే నిర్మాణాత్మక మార్పులు జరగాలని కేటీఆర్ స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు విఘాతం కలగని ఏ సహేతుకమైన ప్రతిపాదనకైనా బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని, కానీ దక్షిణాదికి అన్యాయం చేసే ప్రయత్నం జరిగితే మాత్రం తీవ్రంగా ప్రతిఘటిస్తామని, అవసరమైతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూ, ఆయనను ఒక "హైబ్రిడ్ ముఖ్యమంత్రి"గా కేటీఆర్ అభివర్ణించారు. రేవంత్ రాజకీయ వైఖరిలో స్థిరత్వం లేదని ఆరోపించారు. "ఉదయం ఆయన కాంగ్రెస్‌ను ప్రతినిధిగా ఉంటారు, సాయంత్రానికి బీజేపీతో కలిసిపోతారు. సహజంగానే ఇలాంటి హైబ్రిడ్ విధానం ఆయన పాలనలో కూడా కనిపిస్తోంది" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇతరుల నుంచి నిబంధనలు కోరుతున్న ముఖ్యమంత్రి, హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించే ప్రతిపాదన విషయంలో జీహెచ్ఎంసీ (GHMC) ప్రతినిధులు, జెడ్పీటీసీ (ZPTC) సభ్యులు లేదా ఎమ్మెల్యేలను ఎందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. "మీకో విధానం, ఇతరులకో విధానం అంటే కుదరదు. ఒక జాతీయ పార్టీగా కాంగ్రెస్ పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేయకుండా స్పష్టతతో, బాధ్యతతో మాట్లాడాలి" అని ఆయన పేర్కొన్నారు.



పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లులో ఉన్న అస్పష్టతలపై కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. 50% సీట్లు పెరుగుతాయని కేంద్ర నేతలు చెబుతున్నప్పటికీ, బిల్లులో మాత్రం ఆ ప్రస్తావన ఎక్కడా లేదని గుర్తు చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై 2022--23 నుంచే బీఆర్ఎస్ గళమెత్తుతోందని, కేవలం జనాభా ప్రాతిపదికన పార్లమెంటు సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

1971లో పార్లమెంటు సీట్లపై విధించిన స్తంభన జనాభా నియంత్రణ ప్రాతిపదికన జరిగిందని కేటీఆర్ గుర్తు చేశారు. గత ఐదు దశాబ్దాలుగా దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ చర్యలను విజయవంతంగా అమలు చేశాయని తెలిపారు. "జాతీయ జనాభా విధానాన్ని తూచా తప్పకుండా పాటించినందుకు ఇప్పుడు మమ్మల్ని శిక్షిస్తారా?" అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం సుమారు 24% ఉందని, ఈ శాతాన్ని ఏ స్థితిలోనైనా కాపాడాలని ఆయన నొక్కి చెప్పారు. "0.01% శాతం తగ్గుదల కూడా మాకు ఆమోదయోగ్యం కాదు. ఆరు దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ సీట్ల శాతం 24% గానే కొనసాగాలి. దీనిని మార్చే ప్రయత్నం చేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదు" అని కేటీఆర్ హెచ్చరించారు.

ఈ ఆందోళనలను పట్టించుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. "మీరు ఒక నిప్పుల కుంపటి (Powder keg) మీద కూర్చున్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యంతో ఆడుకుంటే తీవ్రమైన తిరుగుబాటు వస్తుంది" అని కేటీఆర్ అన్నారు. ఇలాంటి చర్యలను అడ్డుకునేందుకు ఇతర రాజకీయ పార్టీలతో కలిసి పనిచేస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కేవలం రాజకీయాల మీద కాకుండా, పాలన మరియు ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని సూచిస్తూ కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## 22 నసిపిఐ ( ఎమ్ ఏల్ ) పార్టీ 57 వ ఆవిర్బవ దినోత్సవము



హైద్రాబాద్ ఏప్రిల్ 22 విప్లవ వసంత మేఘ గర్జన నాక్సల్బరి సిపిఐ ( ఎమ్ ఏల్ ) పార్టీ 57 వ ఆవిర్బవ దినోత్సవము మరియు " ఈ రాన్ పై అమెరికా - ఈజ్రా యిల్ దేశాలు సాగిస్తున్న దూరక్రమణ యూద్దాని వ్యతిరికిద్దాం " సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ ( యమ్ ఎల్ ) రాంచంద్రన్ పార్టీ పిలుపు నిచేజింది.

సిపిఐ ( యం ఏల్ ) పార్టీ ఏర్పడి 57 యేండ్లు అయినా సందర్బంగా ఈ నెల హైదరాబాద్ లోని సుదరయ్య కేంద్రం లో జరిగే పార్టీ ఆవిర్బవా ప్రోగ్రాం మరియు సదస్సును జయప్రదం చెయ్యాలని సిపిఐ ( యమ్ ఎల్ ) రాంచంద్రన్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎల్లుట్ల ఉపేందర్ తెలిపారు, హైద్రాబాద్ లోని ఎల్ బి నగర్ లొ జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన, మాట్లాడుతూ,భూమి,బుక్తి, పిడిత ప్రజల విముక్తి కోసం వేలాది మంది కామ్యూనిస్ట్ కార్యకర్తల బలిధనలతో ఏర్పాడదే, చారు మంజుందర్, కనుసన్యాల నాయకత్వంలో 1969, ఏప్రిల్ 22 నా, లేనిన్ జన్మదిన రోజునే పార్టీ ఆవిర్బవించి, దేశంలోనే నాక్సల్బరి యుద్ధమం అనంతి కాలం లోనే, తెలంగాణ, శ్రీకాకుళం, వర్లీ, తెబగా, జెగేత్యాల జైత్రయాత్ర, తో పాటు,, విద్యార్థులు గ్రామాలకు తరాలండి అనే నినాదం తొ ఈ విప్లవా తిరుగు బాటు ను తట్టుకోలేని బస్వాములు, ఇతర దేశాలకు, పట్టణాలకు, పారిపోవాల్సి వచిదన్నారు, ప్రస్తుతం దేశంలో ని, అడివి సంపదను పిడిక డు మంది సౌ బ్యాగ్యుల కోసం దేశంలోని, ప్రజా సంక్షేమ రంగాలను వారికీ మోడీ, ప్రభుత్వం, అప్పాజెప్పడం జరిగింది, ఇది తప్పు అన్నా ప్రజల ఉద్యమాలను తీవ్రంగా అణిచి వేసి ఉద్యమ కారులపై ఉపా, తాడా, దేశాద్రోహం కేసులు పెట్టి జైల్లో నిర్బందము చేసారు అన, ప్రస్తుతం ఆదివాసీలను అడ వులను కాలి చేసుందుకే మావోయిస్టు పేర్ల పై బుటకపు ఎన్కొంటర్ లో కాల్చి చంపారు, చేరిత్రలో ప్రజా ఉద్యోమాలకు అణిచి వెత కొత్త కాదని, ఉద్యమ ప్రజా తిరుగుతూ బట్లు దోపిడీ ఉన్నంత కాలం ప్రజా పోరాటాలు ఉంటాయని అన్నారు, ఇందులో భాగంగా పార్టీ ఆవిర్భావ ప్రోగ్రాం ను, మరియు భవిషత్తు ప్రజా ఉద్యమాల నిర్మాణం కొరకు జరిగే ఈ కార్యక్రమం లొ, మేధావులు, కావులు, కళాకారులూ, అభ్యుదయ వదలు పాల్గొన్నా వాల్సిందిగా ఉపేందర్ కోరారు ఈ కార్యక్రమం లో రైతు కూలీ సంగం నాయకులు మల్లేష్, పీ వై ఎల్ నాయకులు రామాచారి,విజయ్, పార్టీ హైద్రాబాద్ బాద్యులు నరేష్, ఆంజనేయులు తదితరాలు పాల్గొన్నారు

## జనగణన-2027 ను విజయవంతం చేయాలి

రాయచోటి' ఏప్రిల్ 15: జనగణన-2027లో భాగంగా ప్రభుత్వం మొదటిసారిగా అందుబాటులోకి తీసుకువచ్చిన స్వీయ నమోదు విధానాన్ని ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, ఏప్రిల్ 16 నుండి 30 వరకు 15 రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఇందులో భాగంగా ప్రతి వర్గానికి చెందిన ప్రజలు ఈ స్వీయ నమోదు ప్రక్రియలో పాల్గొనడం ద్వారా ఖచ్చితమైన మరియు సమగ్ర జనగణన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పోర్టల్ ద్వారా సులభంగా స్వీయ నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని, దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో 15 రోజుల పాటు విభిన్న వర్గాలను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ మరియు వార్డు సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు, కార్మికులు, వృద్ధులు తదితర వర్గాలపై దృష్టి సారిస్తూ అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా, జిల్లా స్థాయిలో ప్రముఖులు, క్రీడాకారులు, సాంస్కృతిక ప్రముఖులు తదితరుల ద్వారా ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచాలని అధికారులకు సూచించారు. మీడియా, సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి రోజూ లక్ష్యాలను నిర్దేశించి అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వీయ నమోదు పూర్తి చేసి, ఖచ్చితమైన జనగణనకు తోడ్పడాలని కలెక్టర్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో 'జలధార - జల హారతి' కార్యక్రమం కింద చేపట్టిన 100 రోజుల పనుల ప్రగతిపై ఎంపీడీవో, మండల వాటర్ రిసోర్స్ పర్సన్ మరియు ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో మొత్తం ఎన్ని చెరువులు ఉన్నాయో, వాటిలో ఎన్ని నీటితో నిండివున్నాయో వివరాలు తెలుసుకున్నారు. మేజర్, మైనర్, సబ్, మైక్రో బేసిన్ స్థాయిలో మిగులు (సర్‌ప్లస్), లోటు (డెఫిసిట్) ప్రాంతాలను గుర్తించి, కాస్కేడ్ వ్యవస్థలో బేసిన్‌లు, సబ్ బేసిన్‌లు, చెరువులను పరస్పరం అనుసంధానం చేసే విధంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఎంపీడీవో, వాటర్ రిసోర్స్ అధికారులు, నరేగా, గ్రౌండ్ వాటర్ మరియు ఇతర శాఖల మధ్య సమన్వయం అవసరమని సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి విచేసిన మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ.. జలధార ప్రాజెక్టును శాస్త్రీయ ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర సమావేశం
## భవిషత్ కార్యాచరణ ప్రణాళిక పై సుదీర్ఘ చర్చ



హైద్రాబాద్ ఏప్రిల్ 15 సికింద్రాబాద్ విశ్వకర్మ భవన్ లో వేదాస్ అసోసియేషన్ మరియు విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకుని సంఘ భవిష్యత్తు కొరకు సుదీర్ఘంగా చర్చించుకోవడం జరిగింది. కుందారం గణేష్ చారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐక్య సంఘం ప్రతినిధులు (బాధ్యులు) మరియు వేదాస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ ఐక్య సంఘం నిబంధనల ప్రకారం ఐదు సంవత్సరాల కాల పరిమితి పూర్తి అయినది కావునా రాష్ట్ర కార్యవర్గ సభ్యుల కమిటీని ఎన్నికల ద్వారా మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని తెలియచేస్తూ ఇటివలే ఐక్య సంఘం మాజీ అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి అప్రజాస్వామికంగా ఎంపిక చేసుకున్న కార్యవర్గ సభ్యుల కమిటీ చెల్లదని తీర్మానం చేయడం జరిగింది. త్వరలోనే ఐక్య సంఘం అన్ని జిల్లాల ప్రతినిధులతో చర్చించి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించుకునేందుకు తేదీలను నిర్ణయం చేయాలని తీర్మానించడం జరిగింది. వేదాస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సింగాజి సంతోష్ కుమార్ మాట్లాడుతూ వేదాస్ ఆధ్వర్యంలో ఏర్పడిన సంఘం ఐక్య సంఘం అని త్వరలో అన్ని జిల్లాలలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని అందరి సూచనల మేరకు ఎలక్షన్లకు వెళ్లి జాతికి సేవ చేయడానికి నూతన నాయకత్వాన్ని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియజేశారు. కుందారం గణేశా చారి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని సంఘాలు కలిసి ఏకతాటిపై వచ్చి ఒకే సంఘం గా ఎన్నికలు జరగాలి అది ప్రజాస్వామ్య పద్ధతుల్లో జరగాలి ఐక్య సంఘం కి ఏ విధంగా ఎన్నికలు జరిగినయో అదేవిధంగా రాష్ట్రంలో ఒకే అధ్యక్షుని ఎన్నుకోవాలి. ఇదె వేదాస్ ముందుకు రావాలి. 1,15,000ఓట్లతో ఏర్పడిన ఐక్య సంఘం. ఈ సంఘాలన్నీ ఒకే తాటిపై వచ్చి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి ఎలక్షన్ కు వెళ్లాలని యువతకు పెద్ద ఎత్తున అవకాశం కల్పించాలి అని అని కుందారం గణేష్ చారి తెలియజేశారు. కౌలే జగన్నాథం మాట్లాడుతు ఎర్రోజు బిక్షపతి వసూళ్ల సంఘంగా ఐక్య సంఘాన్ని మార్చారు అని సంఘాన్ని పదవులను ఆశా చూపి పైసలు కు అమ్ముకునే వ్యక్తిత్వం బిక్షపతి గారిదని ఇలాంటి వ్యక్తిని సంఘం నుంచ బర్తరఫ్ చేయాల్సిన అవసరం ఉందని తెలియచేశారు.

వేదాస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగాచారి గారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షా 12 వేల ఓట్లతో ఎన్నికైన ఐక్య సంఘం అని ఇది కుల సంఘాల్లో ఒక చరిత్ర అని ఇప్పుడు శ్రీ బిక్షపతి గారు కొద్ది మంది సభ్యులతో కలిసి ఐక్య సంఘం రాష్ట్ర కార్యవర్గ కమిటీని ఎంపిక చేసుకున్నం అని ప్రకటించడం జరిగింది. అయితే ఐక్య సంఘం నిబంధనల ప్రకారం ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల జరిగి ఎన్నికైన కమిటీలు మాత్రమే అర్హులు కావునా శ్రీ బిక్షపతి గారు ఎంపిక చేసుకున్న కమిటీ అది వారి వ్యక్తిగత అంశం లేదా వారి కూటమిగా భావించాలి అని తెలియచేశారు. ఐక్య సంఘానికి త్వరలోనే అందరి సహకారంతో వేదాస్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించుకుని నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసుకుందాం అని తెలియజేశారు. వేదాస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ సాయిలు చారి గారు మాట్లాడుతూ ఐక్య సంఘం ఎన్నికలు నిర్వహించి ఎన్నికల ద్వారా అధ్యక్షులు ఎన్నుకోవాలని అందుకు వేదాస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అందరూ ఐక్య సంఘానికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని తెలియజేశారు. జైన్ కుమార్ గారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి సంఘానికి ఏమి చేశారని శ్రీ బిక్షపతి గారు మళ్లీ అధ్యక్షునిగా కొనసాగాలి అనుకుంటున్నారు. ఇది కరెక్ట్ కాదని బిక్షపతి వెంటనే తప్పుకుని యువతకు అవకాశం ఇవ్వాలని కోరారు. ముత్తోజు మధుచారి మాట్లాడుతూ సంఘాన్ని అధోగతి పాలు చేసిన బిక్షపతి గారిని తక్షణమే భర్తరఫ్ చేయాలని, వారు ఎంపిక చేసుకున్న కమిటీ వారి వ్యక్తిగత అంశం అని ఐక్య సంఘానికి సంబంధం లేని అంశం తెలియచేశారు. అనంతోజు బ్రహ్మచారి మాట్లాడుతూ వేదాస్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సంఘ బైలా ప్రకారం వెళ్లాలని ప్రజాస్వామ్య బద్ధంగా ఎలక్షన్ల లో నిలబడి ఎవరైనా సరే పోటీ చేసి గెలవాలని విశ్వకర్మ జాతీయలకు ప్రభుత్వ నుండి మనకు రావాల్సిన ప్రభుత్వ పథకాలను విశ్వకర్మలకు అందజేసే విధంగా పనిచేయాలని తెలియజేశారు. ఐదు సంవత్సరాల క్రితం ప్రశాంత వాతావరణంలో ఐక్య సంఘం ఎన్నికలు జరిగాయి. శ్రీ బిక్షపతి గారు సంఘానికి మరియు విశ్వకర్మ కుల బంధువులకు ఎలాంటి న్యాయం చేయలేదు. వలబోజు నరసింహాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో ఎదగాలని ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ సమయంలో ఐక్య సంఘం నాయకులు పది జిల్లాల అధ్యక్షులు మంచిర్యాల బ్రహ్మం కరీంనగర్, అశోక్ చారి సంగారెడ్డి, కమ్మరి మహేష్, శ్రీపాద నరేష్, మూడు చింతలపల్లి బాలకృష్ణ రాచపల్లి శ్రీధర్, మునిగంటి బ్రహ్మచారి, తాటికొండ శ్రీనివాస్, యాదాద్రి కృపాచారి, మెదక్ బిక్షపతి, కృపాకర్ చారి, జనగాం జిల్లా నుండి సాంబచారి, శ్రీధర్ సిద్దిపేట,10 జిల్లాల అధ్యక్షులు కలిసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను జాతిపిత అని ప్రభుత్వం గెజిట్ లో +హా తీయాలని అందరు కలిసి ముక్తకంఠంతో జాతిపితగా జయశంకర్ సార్ అని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఐక్య సంఘం నాయకులు మరియు వేదాస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు అందరూ కలిసి ఈ సమావేశాల్లోనే విశ్వబ్రాహ్మణ /విశ్వకర్మ ఐక్య సంఘం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందిది.

# రాజ్యసభకు ఊహించని పేర్లు

విజయవాడ, ఏప్రిల్ 14, ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి ప్రారంభం అయింది. ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు రాజ్యసభ సభ్యులు జూన్ 21న పదవీ విరమణ చేయనున్నారు. అందుకే ఇప్పుడు ఎన్నికల కమిషన్ వారి స్థానంలో కొత్త వారి ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధపడింది. కూటమికి ఏకపక్షంగా బలం ఉండడంతో.. వారి ఖాతాలోనే ఈ నాలుగు రాజ్యసభ స్థానాలు పడనున్నాయి. అయితే ఆశావహులు చాలామంది ఉన్నారు. కానీ 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థుల ఎంపిక కు శ్రీకారం చుట్టింది కూటమి. అయితే అన్ని పార్టీల్లోనూ ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. కానీ ఈసారి కొత్త వారికి ఛాన్స్ ఇస్తారని ప్రచారం నడుస్తోంది. అదే సమయంలో సీనియర్లు సైతం పదవులు ఆశిస్తున్నారు.ఏపీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ నత్వాని, సానా సతీష్ పదవి విరమణ చేయనున్నారు. అయితే ఇందులో సతీష్ టీడీపీకి చెందిన నేత. ఏడాది కిందట ఆయన రాజ్యసభకు ప్రమోట్ అయ్యారు. అప్పట్లోనే మరోసారి రెన్యువల్ ఇస్తామని టిడిపి నాయకత్వం హామీ ఇచ్చింది. అయితే ఇప్పుడు టిడిపికి రెండు.. జనసేన, బిజెపికి చెరో ఒక రాజ్యసభ పదవి ఇస్తామన్న ఒప్పందం పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ లెక్కన టిడిపికి రెండు పదవులు దక్కనున్నాయి. అందులో ఒక్కటి సానా సతీష్ కు ఖరారు అయింది. మిగతా పదవి కోసం పార్టీలో చాలామంది ఆశావహులు ఉన్నారు. అనూహ్యంగా భారత్ బయోటెక్ అధిపతి ఎల్లా కృష్ణ పేరు వినిపిస్తోంది. మరోవైపు గల్లా జయదేవ్ సైతం రేసులో ఉన్నారు. యనమల రామకృష్ణుడు తో పాటు వర్ల రామయ్య పేరు కూడా వినిపిస్తోంది. జూనియర్ల కోటాలో చింతకాయల విజయ్ సైతం రాజ్యసభ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.జనసేనకు సంబంధించి అనేక పేర్లు తెరపైకి వస్తున్నాయి. అయితే ఆది నుంచి ప్రముఖంగా వినిపించిన పేరు లింగమనేని రమేష్. ప్రముఖ పారిశ్రామిక వ్యాప్తంగా ఉన్న ఆయన 2024 ఎన్నికల్లో జనసేనకు అన్ని విధాలుగా అండగా నిలిచారు. పైగా సీఎం చంద్రబాబుకు సన్నిహితుడు కూడా. అయితే మరోవైపు అల్లు అరవింద్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. కానీ మొగ్గు మాత్రం లింగమనేని రమేష్ వైపు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పవన్ కళ్యాణ్ ఇష్టం పై ఆధారపడి ఉంటుంది. తొలి రాజ్యసభ పదవి జనసేనకు. అందుకే పవన్ కళ్యాణ్ ఆచితూచి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.భారతీయ జనతా పార్టీ ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందా అనే చర్చ నడుస్తోంది. అయితే రాష్ట్రం నుంచి ఆ పార్టీలో ఆశావహులు చాలామంది ఉన్నారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే ఏపీ నుంచి తమిళనాడు రాష్ట్రానికి చెందిన నేత అన్నామలైను రాజ్యసభకు పంపిస్తారన్న ప్రచారం ఉంది. ప్రస్తుత తమిళనాడు ఎన్నికల్లో అన్నామలై పోటీ చేయడం లేదు. అందుకే ఏపీ నుంచి రాజ్యసభ పదవి ఇచ్చి ఆయనను క్యాబినెట్ లోకి తీసుకుంటారన్న టాక్ నడుస్తోంది. మరోవైపు పారిశ్రామిక కోటాలో పరిమళ్ నత్వానికి మరో ఛాన్స్ ఉంటుందన్న ప్రచారం కూడా ఉంది. మరి ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయో చూడాలి.

# మతమార్పుడులకు వ్యతిరేకంగా రఘురాముడి గళం

ఏలూరు, ఏప్రిల్ 15, ఏపీ రాజకీయాల్లో రఘురామకృష్ణం రాజు ప్రత్యేకంగా నిలుస్తున్నారు. గత ఏడేళ్ల పాటు ఆయన పేరు పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తూ వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా పార్లమెంట్ సభ్యుడయ్యారు. కొద్ది రోజులకే ఆ పార్టీని విభేదించారు. మొన్నటి ఎన్నికలకు ముందు టిడిపిలో చివరి నిమిషంలో చేరి ఉండి శాసనసభ టికెట్ దక్కించుకున్నారు. ఎమ్మెల్యే గా గెలిచి డిప్యూటీ స్పీకర్ అయ్యారు. అయితే మతమార్పిడిల నిరోధం అనే అంశాన్ని తన రాజకీయ అజెండాగా మార్చుకున్నట్టు కనిపిస్తున్నారు. గతంలో ఎంపీగా ఉన్న సమయం నుంచి ఈ విషయంపై గళం ఎత్తారు ఆయన. ఇప్పుడు రాజ్యాంగబద్ధ పదవిలో ఉంటూ క్షేత్రస్థాయిలో హిందూ ధర్మ రక్షణ, మతమార్పిడుల అడ్డుకట్ట దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన వివాదాస్పదం అవుతున్నారు.తన సొంత నియోజకవర్గంలో శ్రీరామనవమినాడు జరిగిన పరిణామాలు గురించి తెలిసిందే. శ్రీరాముడి విగ్రహానికి పూలమాలలు వేసేందుకు వెళ్తున్న ఆయనపై దాడి జరిగింది. అయితే దీనిని హిందుత్వవాదులు ముక్తకంఠంతో ఖండించారు. రాజకీయ పార్టీలు సైతం స్పందించాయి. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఈ రామాలయ వివాదాన్ని సీరియస్ గా తీసుకున్న రఘురామకృష్ణంరాజు తన అజెండాను అమలు చేయడం ప్రారంభించారు. రాష్ట్రంలో వ్యవస్థీకృతంగా జరుగుతున్న మతమార్పిడులను రఘురామకృష్ణంరాజు మాఫియాగా అభివర్ణించారు. తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే పోరాటం చేయడం ప్రారంభించారు.రాష్ట్రంలో మతమార్పిడులు అనేవి గత కొన్నేళ్లుగా జరుగుతూ వచ్చాయి. పేదరికంతోపాటు అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని సాగుతున్న మార్పిడులపై రఘురామకృష్ణంరాజు గట్టిగానే దృష్టిపెట్టారు. గట్టి హెచ్చరికలు జారీచేశారు. అయితే రఘురామకృష్ణం రాజు రాజకీయ చర్యలను వ్యతిరేకించేవారు ఇప్పుడు ఈ మతమార్పిడిలపై ఆయన చేస్తున్న పోరాటంపై ఏం చేయాలో వారికి పాలు పోవడం లేదు. ఎందుకంటే భారతీయ జనతా పార్టీ విధానం కూడా అదే. పైగా కూటమి పార్టీలో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారు రఘురామకృష్ణంరాజు. అయితే ఇప్పుడు ఈ మతమార్పిడులకు వ్యతిరేకంగా ఆయన తీసుకున్న గళం ఏపీలో విస్తరిస్తోంది. ప్రజల్లో ఆలోచన తెచ్చిపెడుతోంది. ఇప్పటివరకు రఘురామకృష్ణం రాజు అంటే రాజకీయ కోణంలో ఆలోచించిన వారే ఉండేవారు. అయితే రఘురామకృష్ణం రాజు పై కొంతమంది పాస్టర్లు బాహాటంగానే వ్యాఖ్యానించడం ఆయనకు హిందూ సమాజంలో మద్దతు పెరిగేందుకు దోహద పడిందిమతమార్పిడుల విషయంలో మరింత దూకుడుగా ముందుకు వెళ్లాలని రఘురామకృష్ణంరాజు నిర్ణయం తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాల తరహాలో ఏపీలో కూడా మతమార్పిడిల నిరోధక చట్టం తీసుకురావాలని డిమాండ్ ను రఘురామకృష్ణం రాజు బలంగా వినిపించడం ప్రారంభించారు. బలవంతంగా మతమార్పిడులను చేయడం, అందుకు ప్రలోభాలకు గురిచేయడం వంటి వాటిపై కఠినమైన చట్టాలను ప్రయోగించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇప్పటికే కూటమిలో కీలకంగా ఉన్నారు రఘురామకృష్ణంరాజు. పైగా రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారు.

ఆపై కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ విధానం కూడా అదే. మరోవైపు రాష్ట్రంలో హిందూ ఓటు బ్యాంకు ను ఏకీకృతం చేయడంలో రఘురామకృష్ణంరాజు కీలక పాత్ర పోషిస్తున్నట్లు అర్థమవుతోంది. ఇది కూటమికి కలిసి వచ్చే అంశం గాను స్పష్టమవుతుంది. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై హిందూ వ్యతిరేక ముద్ర ఉంది.

# డీలిమిటేషన్ లెక్క ఇదేనా

విజయవాడ, ఏప్రిల్ 15,నియోజకవర్గాల పునర్విభజన దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఏప్రిల్ 16న డీలిమిటేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. బిల్లులో చేసిన ప్రతిపాదన ప్రకారం దేశవ్యాప్తంగా ఎంపీ సంఖ్య 850కి పెరగనుంది. లోక్‌సభ సీట్లతో పాటుగా రాష్ట్రాలలో ఎమ్మెల్యేల సీట్లు కూడా పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీలో ఎన్ని అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలు పెరుగుతాయనేదీ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 16వ తేదీన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుండటంతో ఈ అంశం ఇప్పుడు మరోసారి చర్చనీయాంశమైంది. నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో చేసిన ప్రతిపాదనల ప్రకారం.. రాష్ట్రాలలో లోక్‌సభ స్థానాలను 815 వరకు పెరగనున్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లోని లోక్‌సభ స్థానాల సంఖ్య 35 వరకు పెరిగే అవకాశం ఉంది. దీంతో లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850 వరకూ పెరగొచ్చని సమాచారం. ఇదే సమయంలో ఎంపీ సీట్లతో పాటుగా రాష్ట్రాలలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమ్మెల్యే సీట్లు ఎంతకు పెరగవచ్చనేదీ ఆసక్తికరంగా మారింది.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సామర్థ్యం ప్రస్తుతం 175గా ఉంది. అయితే నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏపీలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 175 నుంచి 263కు పెరుగుతుందని అంచనా. ప్రస్తుతం ఉన్న స్థానాలకు 88 సీట్లు అదనంగా పెరగవచ్చని తెలుస్తోంది. అలాగే మొత్తం శాసనసభ స్థానాలలో 87 సీట్లు మహిళలకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. లోక్‌సభ స్థానాల విషయానికి వస్తే ఏపీలో ప్రస్తుతం ఉన్న లోక్‌సభ సీట్ల సంఖ్య 25. డీలిమిటేషన్ తర్వాత ఈ సంఖ్య 37 లేదా 38కి పెరగవచ్చని అంచనా. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే ఇందులో 12 నుంచి 13 ఎంపీ సీట్లు మహిళలకు కేటాయించే అవకాశాలు ఉన్నాయి.అలాగే నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏపీలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించే స్థానాల సంఖ్య కూడా పెరగనుంది. ప్రస్తుతం ఏపీలో 29 శాసనసభ స్థానాలు ఎస్సీలకు రిజర్వ్ చేశారు. అలాగే ఎస్టీలకు7 శాసనభ స్థానాలు కేటాయించారు. తిరుపతి, చిత్తూరు, బాపట్ల, అమలాపురం లోక్‌సభ స్థానాలను ఎస్సీలకు, అరకు లోక్‌సభ సీటును ఎస్టీలకు రిజర్వు చేశారు. అయితే నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఈ సంఖ్య పెరిగేందుకు అవకాశం ఉంది. అలాగే మంత్రిమండలి సంఖ్య కూడా 26 నుంచి 39కి పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

# పాత, మోతలతో వైసీపీ నేతలు

శ్రీకాకుళం, ఏప్రిల్ 15,సాధారణంగా రాజకీయాల్లో విమర్శలు కామన్. అయితే గతం మాదిరిగా సిద్ధాంతపరంగా పార్టీలో కొనసాగే వారు తక్కువ. కానీ ఒక పార్టీలో కొనసాగాలంటే ప్రత్యర్థి పార్టీ నేతపై తీవ్రస్థాయిలో విమర్శలు చేయాలి. అటువంటి పరిస్థితి నేటి రాజకీయాల్లో కొనసాగుతోంది. అయితే ఇప్పుడు అదే నేతలకు ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని ఇద్దరు మాజీ మంత్రులు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. గతంలో వారు కాంగ్రెస్ పార్టీలో కొనసాగినప్పుడు జగన్మోహన్ రెడ్డి పై చాలా కామెంట్లు చేశారు. ఆయన పై వ్యక్తిగత విమర్శలు కూడా చేశారు. ఇప్పుడు ఆ విమర్శలను గుర్తు చేస్తూ టిడిపి కూటమి జగన్మోహన్ రెడ్డిని ఇరకాటంలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. అయితే జగన్మోహన్ రెడ్డికి మించి ఓ ఇద్దరు మాజీ మంత్రులు చాలా బాధపడుతున్నారు. వారే బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ సమయంలో జగన్మోహన్ రెడ్డి పై ధర్మాన తో పాటు బొత్స చాలా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని విభేదించి వైసీపీ ఏర్పాటు చేసుకున్నారు జగన్. ఆ సమయంలో చాలామంది నేతలు జగన్ వెంట అడుగులు వేశారు. కానీ బొత్స తో పాటు ధర్మాన కాంగ్రెస్ పార్టీలో ఉండిపోయారు. ఎందుకంటే అప్పటికే ధర్మాన కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రిగా వ్యవహరిస్తున్నారు. బొత్స సత్యనారాయణ అయితే పార్టీలో టాప్ 5 లో ఉండేవారు. పైగా ఉమ్మడి రాష్ట్రానికి పిసిసి అధ్యక్షుడిగా కూడా ఉండేవారు. అయితే ఈ ఇద్దరు నేతలు జగన్మోహన్ రెడ్డి పై చెయ్యని వ్యాఖ్యలు అంటూ లేవు. ఆయన వ్యాపారాలపై మాట్లాడారు. నేర ప్రవృత్తి పై వ్యాఖ్యలు చేశారు. దాదాపు వైసీపీ ఆవిర్భావం నుంచి 2014 ఎన్నికల వరకు ఈ ఇద్దరు నేతలు చేయని వ్యాఖ్యలు అంటూ లేవు.జగన్మోహన్ రెడ్డి వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టిడిపి రంగంలోకి దిగింది. మేం చెప్పే కంటే.. వైసీపీలో ఉన్న బొత్స, ధర్మానలు చెప్పినవి ఇవి అంటూ పాత మీడియా క్లిప్పింగులు తీసి మరి చూపిస్తున్నారు టిడిపి నేతలు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాత క్లిప్పింగులు తీసి వీరి విమర్శలను మీడియా ముందు ప్రదర్శించారు. అయితే ఇక్కడ తెలుగుదేశం పార్టీకి ఒక లక్ష్యం ఉన్నట్టు కనిపిస్తోంది. జగన్ వైఖరి గురించి సొంత పార్టీ వారి అభిప్రాయం చెప్పించే ప్రయత్నం ఒకటి కాగా.. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై జగన్ అనుమానపు చూపులు చూసేలా చేయాలన్నది ప్రణాళికగా కనిపిస్తోంది. ఇలా ఎలా చూసుకున్నా ఇప్పుడు జగన్ కంటే ధర్మాన, బొత్స ఇరకాటంలో పడుతున్నారు. ఒకవేళ జగన్మోహన్ రెడ్డి దీనిని వ్యక్తిగతంగా తీసుకుంటే మాత్రం తమ పొలిటికల్ లైఫ్ క్లోజ్ అవుతుందని భయపడిపోతున్నారు. అనుచరుల వద్ద ఇదే మాటలు చెప్పి వణికిపోతున్నారు.

# సింహాచలం భక్తుల భద్రత కోసం

విశాఖపట్టణం, ఏప్రిల్ 14,సింహాచలం అప్పన్న ఆలయంలో చందనోత్సవానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఏప్రిల్ 20న చందనోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత.. ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే భక్తుల భద్రత కోసం తొలిసారిగా ఏఐ వినియోగించనున్నట్లు అనిత తెలిపారు. సీసీటీవీ కెమెరాల ద్వారా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.సింహాచలం చందనోత్సవానికి ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. సింహాచలం అప్పన్న ఆలయంలో ఏప్రిల్ 20వ తేదీన చందనోత్సవం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే అప్పన్న నిజరూప దర్శనం టికెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతులలో భక్తులకు నిజరూప దర్శనం టికెట్లు జారీ చేస్తున్నారు. చందనోత్సవానికి ఈ ఏడాది సుమారుగా రెండు లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. భక్తుల భద్రత కోసం సింహాచలం ఆలయంలో తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించాలని అధికారులు నిర్ణయించారు.మరోవైపు సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా సింహగిరిపై భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం పరిశీలించారు. ఈ ఏడాది సుమారు 2 లక్షల మంది భక్తులు స్వామివారి నిజరూప దర్శనం కోసం వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో.. సామాన్య భక్తుల దర్శనానికి పెద్దపీట వేయనున్నట్లు అనిత తెలిపారు. ఆరోజు తెల్లవారుజామున మూడు గంటల నుంచే సింహాచలం ఆలయంలో దర్శనాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. భక్తుల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు తొలిసారిగా ఏఐ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు వంగలపూడి అనిత వెల్లడించారు.అలాగే ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని సింహాచలం కొండపై పది చోట్ల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని.. నిరంతరాయంగా మజ్జిగ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి అనిత తెలిపారు.రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి ఆదేశించారు. అత్యవసర సేవల కోసం ఎన్డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ఆలయం వద్ద అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, స్వామివారి నిజరూప దర్శనం , ప్రశాంతంగా జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్? హోం మంత్రి వివరించారు. సింహాచలం చందనోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.మరోవైపు చందనోత్సవం సందర్భంగా సింహాచలంలో గంధం అరగతీత కార్యక్రమానికి శాస్త్రోక్తంగా శ్రీకారం చుట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద మంత్రాల సాక్షిగా ఈ ప్రక్రియ ప్రారంభించారు. ఆలయ ఆచారం ప్రకారం గంధం అరగతీత కార్యక్రమం మూడు రోజులు కొనసాగుతుంది. గంధం అరగతీత కార్యక్రమాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివస్తున్నారు.

# పక్కా వ్యూహాలతో తమ్ముళ్లు..

విజయవాడ, ఏప్రిల్ 15, తెలుగుదేశం పార్టీ వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇప్పటివరకు అటాక్ అనేది ఆ పార్టీ స్ట్రాటజీ కాదు. రాజకీయ విమర్శలు వస్తే దానికి ధీటైన కౌంటర్ ఇవ్వడమే ఆ పార్టీ నేతలు చేసే పని. కానీ ఇటీవల పరిణామాలు చూస్తుంటే మాత్రం ముందే టిడిపి మంత్రులు అటాక్ చేయడం చూస్తుంటే మాత్రం ప్రత్యేక వ్యూహం ఉన్నట్టు అర్థమవుతుంది. జగన్ మావిగన్ రాజధాని ప్రతిపాదన తర్వాత రకరకాలుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. సరిగ్గా అదే సమయంలో మంత్రి కింజరాపు అచ్చెనాయుడు చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా సెగలు పుట్టించాయి. అయితే ఆయన ఒక్కడే కాదు. ఆ తరువాత మంత్రి పయ్యావుల కేశవ్. అటు తరువాత మంత్రి వంగలపూడి అనిత, చివరకు నిమ్మల రామానాయుడు.. ఇలా అంతా వరుసగా మీడియా ముందుకు వచ్చి సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుపెన్నడూ లేని విధంగా టిడిపి మంత్రులు ఈ తరహా అటాక్ చేయడం వైసీపీకి నిద్ర పట్టడం లేదు.సాధారణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎక్కువగా కౌంటర్ అటాక్ ఉంటుంది. దీనిపైనైనా మూకుమ్మడి దాడి ఆ పార్టీ పుణ్యమే. అది వారికి అలవాటైన విద్య కూడా. కానీ టిడిపి మాత్రం అలాంటి విమర్శలు వచ్చినప్పుడు వాటికి సమాధానం చెప్పడమే. అదేపనిగా దానిని లాగి బయటకు ప్రచారం చేయడం ఉండదు. కానీ ఫస్ట్ టైం టిడిపి మంత్రులు అటాక్ చేయడం ప్రారంభించారు. తండ్రి అధికారం కోసం జగన్మోహన్ రెడ్డి ఎంత ఆరాటపడ్డారు.. ప్రస్తుతం వైసీపీలో ఉన్న నేతలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి పై ఏవిధంగా మాట్లాడారు అన్న విషయాలను గుర్తు చేస్తూ అచ్చెనాయుడు చేసిన కామెంట్స్ ఏపీ పొలిటికల్ వర్గాల్లో ప్రకంపనలు రేపాయి. తరువాత అదే స్థాయిలో మాట్లాడారు పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత. చివరకు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా హత్య గురించి ప్రస్తావిస్తూ వైసిపి పై విమర్శలు చేశారు.అయితే ఈ మొత్తం పరిణామాలతో మావిగన్ రాజధాని ప్రతిపాదన హైలెట్ అయింది.

దానికి వ్యతిరేక ప్రచారం తోడైంది. వాస్తవానికి మావిగన్ పై వచ్చిన వ్యతిరేకతను.. అనుకూలంగా మార్చుకునేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు మొదలుపెట్టింది. మూడు నెలల పాటు దానికి టార్గెట్ పెట్టుకుంది. అదే పనిగా మావిగన్ ప్రచారం చేస్తే ప్రజల్లో క్రమేపి సానుకూలత వస్తుందని అంచనా వేసింది. కానీ ఈ విషయాన్ని గుర్తించిన టిడిపి మంత్రుల ద్వారా కౌంటర్ ఇచ్చే ప్రయత్నం మొదలు పెట్టింది. అలా ఆ కౌంటర్ పతాక స్థాయికి తీసుకెళ్లింది. మావిగన్ పై సోషల్ మీడియాలో ప్రచారం చేస్తామనుకున్న వైసీపీ ఆశలను గండి కొట్టింది. పక్కా వ్యూహంతోనే టిడిపి మంత్రుల కౌంటర్ అటాక్ అని అర్థమైంది.

# దువ్వాడ స్థానంలో వాణికే అవకాశం

విజయనగరం, ఏప్రిల్ 15, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దువ్వాడ శ్రీనివాస్ పై వేటు వేసింది. వ్యక్తిగత కుటుంబ వ్యవహార శైలితో పార్టీ ఆయనను దూరం పెట్టింది. అయితే ఆయన తిరిగి వైసీపీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ అవి వర్కౌట్ అయ్యేలా లేవు. ధర్మాన సోదరులతో పాటు దాదాపు వైయస్సార్ కాంగ్రెస్ నాయకులంతా దువ్వాడ శ్రీనివాసుని వ్యతిరేకిస్తున్నారు. సామాజిక వర్గ కోణంలో చూపి తమ్మినేని సీతారాం ద్వారా ప్రయత్నాలు చేశారు దువ్వాడ. కానీ ఆ ప్రయత్నలేవి వర్కౌట్ కాలేదు. దీనికి తోడు దువ్వాడ శ్రీనివాస్ వాణి ఇప్పుడు వైసీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తద్వారా దువ్వాడ శ్రీనివాస్ దూకుడుకు ఆమె బ్రేక్ వేసినట్టు కనిపిస్తున్నారు. జిల్లా పార్టీ పెద్దల ప్రోత్సాహంతోనే ఆమె యాక్టివ్ అయినట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితిని గమనించిన దువ్వాడ శ్రీనివాస్ వైసీపీ పెద్దలపై రగిలిపోతున్నట్లు సమాచారం.దువ్వాడ వాణి రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చారు. ఒక విధంగా వాణి కుటుంబం వల్లే దువ్వాడ శ్రీనివాస్ కు ఆ పేరు వచ్చింది. టెక్కలి ఎంపీపీ తో పాటు జడ్పిటిసి గా కూడా ఉన్నారు వాణి. మొన్నటి ఎన్నికల్లో ఆమెకు ముందుగా టికెట్ ప్రకటించారు జగన్మోహన్ రెడ్డి. కానీ చివరి నిమిషంలో దువ్వాడ శ్రీనివాస్ కు ఇచ్చారు. అయితే ఎన్నికల అనంతరం దువ్వాడ కుటుంబంలో రేగిన వివాదం గురించి అందరికీ తెలిసిందే. అప్పట్లోనే వాణి జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. దువ్వాడ శ్రీనివాస్ లాంటి వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. అయితే ఆ నిర్ణయం ఆలస్యంగా తీసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. దువ్వాడ శ్రీనివాస్ పై వేటు వేశారు. అయితే తిరిగి పార్టీలోకి దువ్వాడ చేరుతానని ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ధర్మాన సోదరులపై మాత్రం అనుచిత వ్యాఖ్యలు తగ్గించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో దువ్వాడ శ్రీనివాస్ కు చెక్ చెప్పేందుకు దువ్వాడ వాణి రంగంలోకి దిగారు.దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన క్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలు వాణికి అప్పగిస్తారని అంత ప్రచారం నడిచింది. కానీ అనూహ్యంగా పేరాడ తిలక్ కు ఇచ్చారు. అయినా సరే దువ్వాడ వాణి జిల్లా వైసీపీ పెద్దలతో మంచి సంబంధాలు నడుపుతూ వచ్చారు. అయితే టెక్కలిలో కింజరాపు అచ్చెనాయుడుకు వ్యతిరేకంగా ఆందోళనలు జరిపారని.. దిష్టిబొమ్మను దహనం చేశారని పోలీసులు పేరాడ తిలక్ ను అరెస్టు చేశారు. ఆ సమయంలో వైసీపీ నేతలు టెక్కలిలో ఆందోళన చేపట్టారు. పోలీస్ స్టేషన్ ఎదుట వాణి బైఠాయించారు కూడా. టెక్కలి వైసీపీలో మరోసారి దువ్వాడ శ్రీనివాస్ కు ఛాన్స్ ఇవ్వకూడదని.. ఆయనను తిరిగి పార్టీలో చేర్చకూడదని.. టెక్కలిలో తిలక్ ను గెలిపిస్తే నామినేటెడ్ పోస్టు వాణికి ఇస్తామన్న ఆఫర్ తోనే ఆమె యాక్టివ్ అయినట్లు తెలుస్తోంది. ఆమె సైతం దువ్వాడ శ్రీనివాసును పొలిటికల్ గా క్లోజ్ చేయాలని గట్టి సంకల్పంతో ఉన్నట్లు సమాచారం. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు పూర్తి మద్దతు

హైదరాబాద్ మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాదికి అన్యాయం జరిగేలా ఉంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది
కేటీఆర్, హరీష్ రావులతో భేటీలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెల్లడించారు. తొలిసారి అధికారంలో ఉన్నప్పుడే అసెంబ్లీలో తీర్మనించామని గుర్తుచేసిన కేసీఆర్, ఆ బిల్లుకు రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు మద్దతు తెలపనున్నట్లు వెల్లడించారు. డీలిమిటేషన్ బిల్లులో పొందుపరిచిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాకే పార్టీ ఒక నిర్ణయానికి వస్తుందని కేసీఆర్ అన్నారు. ప్రస్తుతం లోక్సభలో దక్షిణాదికి 24% ఎంపీ సీట్లు ఉన్నాయని, అంతకంటే తగ్గకుండా 50% పెంచాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని కేసీఆర్ అభిప్రాయం. డీలిమిటేషన్ బిల్లు సమగ్రంగా పరిశీలించే వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని ఆదేశాలు ఇచ్చారు. ఇదే క్రమంలో 20న జగిత్యాల సభ, 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం గురించి కేసీఆర్ చర్చించినట్లు సమాచారం.

# యువ కౌలు రైతు ఆత్మహత్య



మెదక్ కౌలుకు తీసుకున్న పొలం ఎండిపోవడంతో యువరైతు ఆత్మహత్య చేసుకున్నారు. మెదక్ జిల్లా ముసాయిపేట మండలం చెట్లతిమ్మాయిపల్లి గ్రామంలో సాయిబాబా(32) అనే యువరైతు రెండెకరాల పొలం కౌలుకు తీసుకుని, వరి సాగు చేస్తున్నాడు. సాగు పెట్టుబడికి దాదాపు రూ.3 లక్షలు అప్పు చేయగా, పంట చేతికొచ్చే సమయానికి ఉన్న రెండు బోర్లు అడుగంటడంతో, కళ్ళముందే ఎండిపోతున్న పంటను చూసి మనస్తాపానికి గురైయాడు. దీంతో పొలంలోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# కార్పొరేట్ జీహాదీలో కొత్త కోణాలు.

నాసిక్, ఏప్రిల్ 15, మహరాష్ట్రని కుదిపేసిన నాసిక్ బీపీవో లైంగిక వేధింపుల అంశంలో పోలీసులు చాలా పక్కాగా వ్యవహరించారు. దాదాపు 150మంది వరకూ పనిచేస్తున్న ఆ ఃఖూలో అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు రావడంతో నిజాన్ని నిర్ధారించుకోవడానికి పోలీసులు అండర్ కవర్ ఆపరేషన్ చేశారు. కొన్ని రోజులు అక్కడ పనిచేసి నిజాలు నిర్ధారించుకున్న తర్వాతే ఎఫ్ ఐఆర్ లు నమోదు చేశారు. మహరాష్ట్ర నాసిక్‌లోని మహిళా ఉద్యోగులపై వేధింపులు, ఉద్యోగ ప్రలోభాలు, మతపరమైన ఒత్తిళ్లు ఉన్నాయని ఆరోపణలు రావడం సంచలనం రేకెత్తించింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే తొమ్మది లు నమోదు కాగా ఏడుగురుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన వారిలో ఎక్కువ మంది ఓ మతానికి చెందిన వారుండటం, వారు బలవంతపు మతమార్పిడికి ప్రయత్నించారన్న ఫిర్యాదు రావడంతో విషయం సున్నితంగా మారింది. రైట్ వింగ్ రాజకీయ పార్టీలు ఇది లవ్‌జిహాద్‌లాగా కార్పోరేట్ జిహాద్ అని అభివర్ణించాయి. బలవంతపు మతమార్పిడిలకు కార్పోరేట్ ఆఫీసులను కూడా ఉపయోగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే ఈ వ్యవహారం ముందుగా బయటకు వచ్చినప్పుడు.. విషయం సెన్సిటివ్ కావడంతో పోలీసులు చాలా జాగ్రత్తగా వ్యవహరించారు. ముందుగా విషయాన్ని నిర్ధారించుకున్న తర్వాతనే యాక్షన్‌లోకి దిగారు.

అసలు ఈ విషయంలో ఎప్పుడు బయటకు వచ్చిందంటే..టీసీఎస్ అనుబంధ ఃఖూలో పనిచేసే ఓ 20 ఏళ్ల హిందూ అమ్మాయి.. అక్కడ చేరిన కొన్నిరోజులకు తన మతపరమైన ఆచార వ్యవహారాలను మార్చుకుంది. ఆహార్యం, తన మతపరమైన గుర్తింపును మార్చుకునేందుకు ప్రయత్నించడంతో ఆమె తల్లిదండ్రులు ఆమె ప్రవర్తనపై అనుమానం వ్యక్తం చేశారు. ఆఫీసులోనే ఏదో జరుగుతోందని ఈ ఫిబ్రవరిలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. టాటా కన్సల్టెన్సీ సర్వీస్ చాలా పేరున్న కంపెనీ.. ఆ సంస్థలో వ్యవహారం కావడం.. విషయం చాలా సున్నితమైంది కావడంతో పోలీసులు జాగ్రత్తగా వ్యవహరించారు. అనుమానాన్ని నిర్ధారించుకునేందుకు టీసీఎస్ లో హౌస్‌కీపింగ్ స్టాఫ్‌గా కొంతమంది కానిస్టేబుళ్లు చేరారు. ఇందులో ఒకరిద్దరు మహిళా అధికారులు కూడా ఉన్నారని కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. దాదాపు 15 రోజులు అక్కడ నిఘా ఉంచి జరుగుతున్నది నిజమే అని నిర్ధారించుకున్నారు. 2026 మార్చి 25న ఒక మహిళా ఉద్యోగి డెలాలీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాను 2022 నుంచి 2026 వరకూ సహచరుల చేత లైంగిక దోపిడీ, మతపరమైన వేధింపులు ఎదుర్కొన్నానని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు, ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ముందుకు రావాలని కోరారు. దీంతో మరింత మరింత మంది బాధితులు బయటకు వచ్చారు కొద్ది రోజుల్లోనే కేసు పెద్దదైంది. మొత్తం 9 ఎఫ్ ఐ ఆర్ లు నమోదయ్యాయి. 8మంది మహిళలు, ఓ పురుషుడు ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదులన్నీ లైంగిక వేధింపులు, అత్యాచారం, బలవంతపు సంబంధాలు, స్టాకింగ్, బెదిరింపులు, మతపరమైన ఒత్తిళ్లు, మార్పిడి ప్రయత్నాలు , మతంపై దూషణలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు.

ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఒకే మతానికి చెందిన వారు కావడంతో ఇది 'కార్పోరేట్ జిహాద్'గా మారింది. ఏడుగురు అరెస్ట్ చేయగా.. అరెస్టైన వారంతా ఃఖూలో టీమ్ లీడర్లు, హెచ్ ఆర్ అధికారులు ఉన్నారు వారంతా ఒకేమతానికి చెందిన వారు. అరెస్టైన వారిలో అసిఫ్ అంసారీ, షఫీ షేక్, షారుక్ ఖురేషీ, రజా మెమన్, తౌసిఫ్ అట్టార్, డానిష్ షేక్ ఉన్నారు. వీరితో పాటు.. ఉద్యోగినులు ఫిర్యాదు ఇచ్చినా కూడా పట్టించుకోని మహిళా ఏజీఎం ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో విషయం మతపరంగా మారిపోయింది. బీజేపీ దీనిని పక్కా ప్రణాళికతో చేసిన కార్పోరేట్ స్కాండల్ అంటోంది. నిందితుల తరఫు లాయర్లు మాత్రం దీనిని అనవసరంగా సన్సేషనల్ చేస్తున్నారని.. విషయాన్ని పెద్దది చేసి చూపిస్తున్నారని కామెంట్ చేస్తున్నారు.

ఆఫీసుల్లో జరిగిన సంభాషణల్లో వచ్చిన అభిప్రాయ భేదాలు, విభిన్న ఆలోచనలు, భావజాలల మధ్య అంతరాలే తప్ప.. బలవంతంగా ఏం జరగలేదని లాయర్లు చెబుతున్నారు. ఈ వ్యవహారాన్ని టీసీఎస్ చాలా సీరియస్‌గా తీసుకుంది. అరెస్టైన ఉద్యోగులందరినీ సస్పెండ్ చేసింది. ఈ వ్యవహారాన్ని తాము చాలా తీవ్రంగా తీసుకుంటున్నామని ప్రకటించింది. పని ప్రదేశంలో బలవంతాలను నిరోధించే జీరో టాలరెన్స్ కు తాము కట్టుబడి ఉన్నామని ఇలాంటి విషయాలను ఏమాత్రం ఉపేక్షించని చెప్పింది. టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కూడా ఇది తీవ్రంగా విచారించదగ్గ విషయమని..దీనిపై సంస్థ ఆర్తి సుబ్రమణియన్‌తో విచారణ జరిపిస్తున్నామని ప్రకటించారు.

# రంగారెడ్డిలో భారీగా పెరగనున్న ఎంపీ స్థానాలు

హైదరాబాద్, ఏప్రిల్ 14, లో క్సభ స్థానాల సంఖ్యను ప్రస్తుతమున్న 550 నుంచి 850కి పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81కి సవరణలు చేయనున్నారు. ఈ పునర్విభజన వల్ల తెలంగాణలో లోక్‌సభ స్థానాల సంఖ్య 17 నుంచి 26 లేదా 27కు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా జనాభా అధికంగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్త ఎంపీ స్థానాలు ఏర్పడనున్నాయి. 33 శాతం మహిళా రిజర్వేషన్ల అమలుతో.. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ నుంచి కనీసం 9 మంది మహిళలు లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించనున్నారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో చారిత్రాత్మక మార్పునకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే సంకల్పంతో పాటు, పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు లోక్‌సభ స్థానాల సంఖ్యను భారీగా పెంచాలని నిర్ణయించింది. ప్రస్తుతం లోక్‌సభ గరిష్ఠ సభ్యుల సంఖ్య 550 ఉండగా.. 2011 జనాభా లెక్కల ప్రకారం.. ఆ సంఖ్యను 850కి పెంచేలా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇందులో రాష్ట్రాల వాటా 815 కాగా.. కేంద్ర పాలిత ప్రాంతాలకు 35 స్థానాలను కేటాయించనున్నారు. ఈ పునర్విభజన బిల్లు ప్రక్రియ వల్ల తెలంగాణ రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలు ఉండగా.. కొత్త లెక్కల ప్రకారం ఇవి 26 లేదా 27కు పెరిగే అవకాశముంది. అసెంబ్లీ స్థానాలు ప్రస్తుతం 119 ఉండగా.. అదనంగా 60 సీట్లతో 179కి చేరే అవకాశం ఉంది. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుంటే.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జనాభా పరంగా దేశంలోనే 17వ స్థానంలో ఉంది. ఫలితంగా గ్రేటర్ హైదరాబాద్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లోనే అదనంగా 3 నుంచి 4 కొత్త లోక్‌సభ స్థానాలు ఏర్పడనున్నాయి. దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా ఉన్న మల్కాజిగిరితో పాటు సికింద్రాబాద్, హైదరాబాద్, భువనగిరి స్థానాలను విభజించి కొత్త నియోజకవర్గాలను ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలను విభజించి అదనంగా మరో రెండు స్థానాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతమున్న మెదక్, జహీరాబాద్‌లకు తోడు మరొక కొత్త స్థానం రానుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ విభజన ద్వారా అదనంగా ఒక స్థానం ఏర్పడనుంది. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ఒకటి లేదా రెండు కొత్త స్థానాలు వచ్చే సూచనలున్నాయి. ప్రస్తుతం తెలంగాణ నుంచి లోక్‌సభలో ఇద్దరు మహిళలు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే 33 శాతం రిజర్వేషన్లు అమల్లోకి వస్తే.. 2029 ఎన్నికల నాటికి ఈ సంఖ్య కనీసం 9కి చేరనుంది. గత ఎన్నికల్లో ప్రధాన పార్టీలు మహిళలకు తక్కువ టికెట్లు కేటాయించినప్పటికీ.. భవిష్యత్తులో ప్రతి పార్టీ కచ్చితంగా 9 మంది మహిళా అభ్యర్థులను బరిలోకి దించాల్సి ఉంటుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఖమ్మం, కరీంనగర్ వంటి జిల్లాల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉండటం విశేషం. కాగా, ఈ పునర్విభజన ప్రక్రియ 2026-27 నాటి జనాభా లెక్కల ఆధారంగా జరిగే అవకాశం ఉందని.. అప్పటికి నియోజకవర్గాల సరిహద్దులు మారిపోయి సరికొత్త రాజకీయ సమీకరణాలు తెరపైకి వస్తాయని పొలిటికల్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పులు మహిళల గొంతు పార్లమెంటులో మరింత బలంగా వినిపించడానికి దోహదపడతాయని అంటున్నారు.

# మదనపల్లెలో కిలో టమాటా రూ.28



మదనపల్లె స్థానిక టమాటా మార్కెట్లో కిలో టమాటా ధర రూ.28గా నమోదైంది. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు సుమారు 174 మెట్రిక్ టన్నుల టమాటాలను మార్కెట్‌కు తీసుకువచ్చారు. స్థానిక వ్యాపారులు మొదటి రకం టమాటా 10 కిలోల బాక్స్‌ను రూ.280కి కొనుగోలు చేశారు. రెండవ రకం టమాటాలు రూ.210కి, మూడవ రకం టమాటాలు రూ.190కి అమ్ముడయ్యాయి. టమాటా ధరలు పెరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సౌత్ పై ఎల్ నినో ప్రభావం

చెన్నై ఏప్రిల్ 15, (న్యూస్ పల్స్) ఈ ఏడాది భారత్‌లోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. నైరుతి రుతుపవనాల రాకపై ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం చూపే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ ప్రాథమిక అంచనా వేసింది. దీని కారణంగా అయితే ఈశాన్య, దక్షిణ, ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని తాజాగా విడుదల చేసిన తొలి దశ నివేదికలో పేర్కొంది. సాధారణంగా జూన్ 1న కేరళను తాకే రుతుపవనాలు సెప్టెంబర్ 3వ వారం వరకు కొనసాగుతాయి. గత రెండేళ్లుగా వర్షపాతం సమృద్ధిగా ఉన్నప్పటికీ, ఈసారి ఎల్‌నినో ప్రభావంతో మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిశా వంటి రాష్ట్రాల్లో వర్షాలు తగ్గవచ్చని అధికారులు భావిస్తున్నారు. రుతుపవనాల చివరి దశ నాటికి ఎల్‌నినో మరింత బలపడే అవకాశం ఉన్నప్పటికీ, వర్షాలు కురవడానికి కూడా సానుకూల పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు కర్ణాటకలో వర్షపాతం మిశ్రమంగా ఉండనుంది. కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ, మరికొన్ని చోట్ల సాధారణం కంటే తక్కువ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. తెలంగాణలో ఉత్తర తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలకు లోటు లేదని అంచనా వేయగా.. దక్షిణ తెలంగాణలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయి. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే, మధ్య కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అధిక వర్షాలు కురస్తాయని అంచనా వేశారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో సాధారణ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలతో పాటు ప్రకాశం జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యంతో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అయితే విశాఖపట్నం, అనకాపల్లి, ఉభయ గోదావరి జిల్లాలు, బాపట్ల, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, రాయలసీమలోని కడప, అన్నమయ్య జిల్లాల్లో మాత్రం వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండవచ్చని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. భారత్‌లో ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ప్రైవేట్ వాతావరణ అంచనా సంస్థ స్కైమెట్ ఇటీవల వెల్లడించింది. ముఖ్యంగా జూన్ నుండి సెప్టెంబర్ వరకు కొనసాగే నైరుతి రుతుపవనాల కాలంలో, రెండో భాగంలో ఎల్ నినో ప్రభావం బలంగా ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. దీనివల్ల వర్షాలు తగ్గుముఖం పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. సాధారణంగా ఈ నాలుగు నెలల కాలంలో దీర్ఘకాలిక సగటు వర్షపాతం 868.6 మి.మీ ఉండాలి, కానీ ఈసారి అందులో కేవలం 94 శాతం మాత్రమే వర్షాలు కురిసే అవకాశం ఉందని సంస్థ అంచనా వేసింది. భారత్‌లో ఏడాది పొడవునా నమోదయ్యే మొత్తం వర్షపాతంలో దాదాపు 70 శాతం కేవలం ఈ నైరుతి రుతుపవనాల ద్వారానే లభిస్తుంది.

దేశ జీడీపీకి వెన్నెముకగా నిలిచే వ్యవసాయ రంగానికి ఈ వర్షాలు అత్యంత ప్రాణాధారం. మన దేశ జనాభాలో సగానికి పైగా ప్రజలు నేటికీ జీవనోపాధి కోసం నేరుగా వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నందున, వర్షపాతంలో స్వల్ప తగ్గుదల కూడా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రైతులకు అత్యంత కీలకమైన ఖరీఫ్ సాగు సాధారణంగా జూన్, జూలై నెలల్లోనే ప్రారంభమవుతుంది. ఈ సమయంలో నైరుతి రుతుపవనాలు సరైన సమయానికి రావడం, దేశవ్యాప్తంగా త్వరగా విస్తరించడం పంటల దిగుబడికి చాలా అవసరం. సాధారణంగా జూన్ 1న లేదా జూన్ మొదటి వారంలో కేరళను తాకే ఈ రుతుపవనాలు, జూలై 15 నాటికి ఉత్తరాది సహా దేశంలోని అన్ని రాష్ట్రాలకు విస్తరిస్తాయి. అయితే, ఎల్ నినో ప్రభావం వల్ల ఈ విస్తరణలో గానీ, వర్షాల తీవ్రతలో గానీ మార్పులు వచ్చే అవకాశం ఉండటంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది.

# జనసేనలోకి తోట చంద్రశేఖర్

హైదరాబాద్, ఏప్రిల్ 15, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో భేటీ అయ్యారు. దీంతో తోట చంద్రశేఖర్ మళ్లీ జనసేన పార్టీలో చేరబోతున్నారనే ఊహాగానాలు మొదలయ్యాయి. తోట చంద్రశేఖర్ 2019 ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ తరఫున పోటీచేసి ఓటమిపాలయ్యారు. అనంతరం చంద్రశేఖర్ బీఆర్ఎస్‌లో చేరి ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఏపీ రాజకీయాల్లో మాజీ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్ ఎపిసోడ్ తెరపైకి వచ్చింది. అనూహ్యంగా చంద్రశేఖర్ జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాశంగా మారింది. తోట చంద్రశేఖర్ మంగళగిరిలోని జనసేన పార్టీ ఆఫీసులో పవన్ కళ్యాణ్‌తో సమావేశం అయ్యారు. కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్న ఆయన.. ఉన్నట్టుండి పవన్ కళ్యాణ్‌ను కలడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.. తోట మళ్లీ జనసేన పార్టీలో చేరబోతున్నారనే ప్రచారం మొదలైంది. తోట చంద్రశేఖర్ మహారాష్ట్ర కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. 2008లో ఆయన ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఆదిత్య హైజింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా కొనసాగారు. అనంతరం రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు.. 2009 ఎన్నికల సమయంలో ప్రజారాజ్యం పార్టీ స్థాపనలో కీలకపాత్ర పోషించారు. జనసేన పార్టీలో కూడా కీలకంగా వ్యవహరించారు. చంద్రశేఖర్ మెగా బ్రదర్స్‌కు అత్యంత సన్నిహితుడిగా కొనసాగారు. కానీ ఆ తర్వాత వైఎస్సార్‌సీపీలో చేరిన చంద్రశేఖర్ 2014 ఎన్నికల్లో ఏలూరు ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు.

చంద్రశేఖర్ మళ్లీ జనసేన పార్టీలో చేరగా.. పవన్ కళ్యాణ్ ఆయనకు పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించారు. 2019 ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి జనసేన తరఫున ఎమ్మెల్యేగా పోటీచేసిన తోట ఓడిపోయారు. తోట చంద్రశేఖర్ మూడేళ్ల క్రితం బీఆర్ఎస్ పార్టీలో చేరగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్ బాధ్యతలు అప్పగించారు. తద్వారా ఏపీలో కీలకంగా మారిన కాపులను తమవైపు తిప్పుకోవచ్చని కేసీఆర్ భావించారు. కానీ 2023 చివర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. ఆ తర్వాత నుంచి చంద్రశేఖర్ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఇప్పుడు మళ్లీ ఆయన పవన్ కళ్యాణ్‌ను కలవడతంతో జనసేన పార్టీలోకి వస్తారంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే తోట చంద్రశేఖర్ పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారా.. రాజకీయ కారణాలు ఉన్నాయా అనేది క్లారిటీ లేదు. చాలాకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్న చంద్రశేఖర్ పవన్ కళ్యాణ్‌ను వెళ్లి జనసేన పార్టీ కార్యాలయంలో కలవడంతో, ఆయన జనసేన పార్టీలోకి రీ ఎంట్రీ ఇస్తారనే చర్చ మొదలైంది. ఈ రాజకీయ ఊహాగానాలపై తోట చంద్రశేఖర్ స్పందించాల్సి ఉంది. చంద్రశేఖర్ పవన్ కళ్యాణ్‌ను కలవడం పట్ల జనసేన సానుభూతి పరులు స్పందిస్తున్నారు. 2024 ఎన్నికలకు ముందు చంద్రశేఖర్ పార్టీని వీడకుండా ఉండుంటే.. గుంటూరు జిల్లాలో ముఖ్య నాయకుడిగా, లోక్ సభ ఎంపీగా అయ్యుండేవారని చెబుతున్నారు. ఆయన తిరిగి పార్టీలోకి వస్తే మంచిదేనని, ఒకవేళ ఇది మర్యాదపూర్వక కలయిక అయినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని అంటున్నారు. తోట చంద్రశేఖర్‌కు చెందిన టీవీ ఛానెల్ వైసీపీకి అనుకూలంగా మారుతుందనే భావన కలుగుతోందని.. ఇలాంటి టైంలో ఆయన పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారా లేదా వ్యూహాత్మకంగా కలిశారా అనేది తెలియాల్సి ఉందని జనసేన లీగల్ వ్యవహారాలు చూసే శాంతి ప్రసాద్ సింగలూరి కామెంట్ చేశారు.

# వివాదాల మంగ్లీ....



హైదరాబాద్, ఏప్రిల్ 15, కొంతమందికి ఫేమ్ వచ్చిన తర్వాత దానిని కాపాడుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు. మరికొందరేమో అడ్డగోలుగా అడుగులు వేసి పరువు తీసుకుంటారు. ఈ జాబితాలో సింగర్ మంగ్లీ ముందు వరుసలో ఉన్నట్టు కనిపిస్తోంది. ఇటీవల కాలంలో ఆమె పేరు మార్మోగినట్టు మరో సెలబ్రిటీ పేరు మారుమోగలేదంటే ఆమె ఎన్ని వివాదాలలో చిక్కుకుందో అర్థం చేసుకోవచ్చు. ఆ మధ్య తన పుట్టినరోజు పార్టీ జరిగినప్పుడు మాదక ద్రవ్యాలు తీసుకున్నట్టు ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఎస్ఓటి పోలీసులు దాడులు కూడా చేశారు. కొన్ని శాంపిల్స్ సేకరించారు. ఆ తర్వాత మంగ్లీ ఒక సెల్ఫీ వీడియో విడుదల చేసింది. అందులో చెప్పడం జరిగింది.. తీసుకోవడం జరిగింది అనే మాటలు తప్ప.. అధికారికంగా మంగ్లీ క్లారిటీ ఇవ్వలేదు. ఇచ్చిన స్క్రిప్ట్ పాఠం లాగా చదివింది అంతే. ఈ కేసు ఇప్పటికీ విచారణలో ఉంది. దీనికంటే ముందు బావిలోనే బల్లి పలికే అనే పాట వివాదంలో చిక్కుకుంది. ఓ భాషలో పాపులర్ అయిన పాటను మక్కికి మక్కి దించారని.. చివరికి ట్యూన్స్ కూడా అవే వాడారని ఆరోపణలు వినిపించాయి. దీనిపై మంగ్లీ స్పందించలేదు. సోషల్ మీడియాలో ఇప్పటికి ఈ పాట గురించి చర్చ జరుగుతూనే ఉంది..ఇటీవల కాలంలో బాలీవుడ్ లో ఓ సినిమా పాట పాడిన మంగ్లీ.. తీవ్రమైన వివాదంలో చిక్కుకుంది. ఆ పాటను ఆ చిత్రం నుంచి తొలగించారు. మంగ్లీ క్షమాపణలు కూడా చెప్పింది. ఇప్పటికీ ఈ పాట సంబంధించిన కేసు జాతీయ మహిళా కమిషన్ విచారణ పరిధిలో ఉంది. ఇవన్నీ జరిగిన తర్వాత మంగ్లీ కొద్దిరోజులుగా నిశ్శబ్దంగా ఉంది. ఇప్పుడు ఆమె పేరు మళ్లీ మీడియాలో వినిపిస్తోంది. పైగా మంగ్లీ, ఆమె సోదరుడు శివ దర్శకుడు వేణు ఊడుగుల మీద పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యాయి. మైక్రో ఫైనాన్స్ పేరుతో.. అధిక వడ్డీ.. లాభాలు ఇస్తామని మంగ్లీ, శివ, వేణు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారట. ఈ నేపథ్యంలో డబ్బులు ఇచ్చినవారు తిరిగి ఇవ్వాలని కోరితే దౌర్జన్యానికి దిగుతున్నారట. అంతేకాదు ఓ న్యాయవాదిని కారుతో గుద్ధి చంపుతామని బెదిరిస్తున్నారట. దీంతో అతడు వాళ్ళ బెదిరింపులు తట్టుకోలేక పోలీసులను ఆశ్రయించాడు. పంజా గుట్ట పోలీసులు మంగ్లీ, ఆమె సోదరుడు, దర్శకుడు వేణు మీద కేసులు నమోదు చేశారు. ఇక అప్పట్లో శ్రీకాళహస్తి గుడిలో మంగ్లీ తన ప్రైవేట్ పాట కోసం షూట్ నిర్వహించింది. దీనిపై రకరకాలుగా విమర్శలు వినిపించాయి. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంగ్లీ ఓ నామినేటెడ్ పదవిలో ఉంది. అప్పట్లో వైసిపి అధికారంలో ఉంది కాబట్టి శ్రీకాళహస్తిలో ఆమెకు పాట షూట్ చేసుకునే అవకాశం వచ్చిందని విమర్శలు వినిపించాయి. ఇలా చెప్పుకుంటూ పోతే మంగ్లీ మీద ఎన్నో ఆరోపణలు.. ఎన్నో విమర్శలు. సెలబ్రిటీ అయిన తర్వాత వాళ్ళు ఏమైనా మానవాతీతులా.. ఈ ప్రశ్నకు మంగ్లీ కచ్చితంగా సమాధానం చెప్పాలి

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



చిత్తూరు: తిరుపతి – జాతీయ రహదారిలోని కాణిపాకం పట్నం బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న ట్రక్కు ను సుజికి ఎస్ క్రాస్ కారు ఢీకొనడంతో కారు నడుపుతున్న వ్యక్తి మృతి చెందాడు. కారులో చిక్కుకున్న మృతదేహాన్ని బయటకు తీసేందుకు తవణంపల్లి పోలీసులు చాలా కష్టపడాల్సి వచ్చింది.

## వైకాపా మీడియా విభాగం నేత పూడి శ్రీహరి అరెస్టు



చిత్తూరు మాజీ సీఎం జగన్ సీపీఆర్వో పూడి శ్రీహరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పూడి శ్రీహరి ప్రస్తుతం వైఎస్సార్సీపీ మీడియా విభాగం ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో సీఎం చంద్రబాబుపై శ్రీహరి వ్యతిరేకంగా పోస్టింగ్లు పెట్టించారు. చంద్రబాబు చేతిలో కత్తిపెట్టి యానిమేషన్ పోస్టింగ్లు చేసినట్లు చిత్తూరులో కేసు నమోదు చేశారు. శ్రీహరిని పోలీసులు అదుపులోకి తీసుకుని సెల్ఫోన్, ల్యాప్టాప్ స్వాధీనం చేసుకున్నారు.

# హాస్టల్ లో విద్యార్థిని మృతి

కామారెడ్డి ఎల్లారెడ్డి బీసీ గర్ల్స్ హాస్టల్లో గుండెపోటుతో విద్యార్థిని మృతి చెందింది. కుటుంబసభ్యులు విద్యార్థిని మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతురాలు నస్రుల్లాబాద్ మండల కేంద్రానికి చెందిన 8వ తరగతి విద్యార్థి శ్రావణి (14). ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థిని తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. విద్యార్థిని మృతి పట్ల సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

# కాటేస్తున్న వాయు కాలుష్యం

మహబూబ్ నగర్, ఏప్రిల్ 15, రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామ సమీపంలోని స్పాంజ్ ఐరన్ పరిశ్రమ మళ్లీ జవసత్వాలు పుంజుకుంది. అయితే, ఆ పరిశ్రమ పునఃప్రారంభం స్థానిక ప్రజల పాలిట శాపంగా మారింది. కాలుష్య కోరల్లో చిక్కుకున్న గ్రామస్తులు, తండాల ప్రజలు తమ ప్రాణాలను కాపాడాలంటూ గగ్గోలు పెడుతున్నారు.గతంలో రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహించే ఈ కంపెనీ, ఇప్పుడు బరితెగించి పగలు, రాత్రి తేడా లేకుండా కార్యకలాపాలు సాగిస్తోంది.చిమ్మే నల్లటి పొగ ఆకాశాన్ని కమ్మేస్తుంటే, రసాయన వ్యర్థాలు భూగర్భ జలాలను విషతుల్యం చేస్తున్నాయి.రసాయన వ్యర్థ జలాలు భూమిలోకి ఇంకిపోవడంతో తాగే నీరు కలుషితమవుతోంది. పొలాల్లో బూడిద పేరుకుపోవడంతో పంటలు పండక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కలుషితమైన గడ్డిని మేసి, విషపూరిత నీటిని తాగి పశువులు అకాల మరణం పాలవుతున్నాయి.ఇంత జరుగుతున్నా అధికారులు మౌనం వహించడం వెనుక బలమైన కారణాలు ఉన్నాయని గ్రామస్థులు ఆరోపిస్తు న్నారు. నిబంధనలను తుంగలో తొక్కి కంపె నీ నడుపుతున్నా పట్టించుకోకపోవడం వెను క స్థానిక ప్రజాప్రతినిధుల హస్తం ఉందనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యం కంటే తమ స్వార్థమే ముఖ్యమనుకుంటున్న నాయకుల తీరుపై ప్రజలు నిప్పులు చెరుగుతున్నారు.మా పిల్లలు ఊపిరి పీల్చుకోవడానికి భయపడుతున్నారు. అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదు. ఈ కంపెనీ వెనుక ఉన్న పెద్ద తలకాయలు ఎవరో తేలాలని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.పర్యావరణ శాఖ నిబంధనలు ఇప్పలపల్లి ఐరన్ కంపెనీకి వర్తించవా? కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) కళ్లు మూసుకుందా? అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కంపెనీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు.కంపెనీ యాజమాన్యం తీరు మారుతుందా? లేక అధికారులు ఇప్పటికైనా నిద్ర మేల్కొంటారా? అసలు ఈ కంపెనీ ఆగడాల వెనుక ఉన్న ఆ రాజకీయ నేతలు ఎవరు?

# కాసులు కురిపిస్తున్న ఓపెన్ బార్లు

హైదరాబాద్, ఏప్రిల్ 15, మామూళ్ళ మత్తులో అధికారులు తూగుతుండగా మద్యం దుకాణ వ్యాపారులు ఇష్టారీతిగా దందా కొనసాగిస్తూ భారీ స్థాయిలో వినియోగదారుల జేబుకు చిల్లు పెడుతున్నారు. నిబంధనలను పక్కనబెట్టి వైన్స్ మాఫియా పెట్రేగిపోతుంది. రామచంద్రపురం మండల పరిధిలో వైన్స్ షాపుల చుట్టూ జరుగుతున్న అక్రమాలు రోజురోజుకూ బహిరంగ రూపం దాల్చుతున్నాయి.పార్కింగ్ పేరుతో చూపిస్తున్న ప్రదేశాలు పూర్తిస్థాయి ఓపెన్ బార్లుగా మారిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాహనాల్లో కూర్చొని మద్యం సేవించడం, కార్ల దగ్గరకే మద్యం సరఫరా చేయడం వంటి ఘటనలు నిత్యకృత్యంగా మారినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్లను ఆసరాగా చేసుకుని ఓపెన్ ప్లేస్లలో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు. మ్యాచ్ల వీక్షణ పేరుతో టేబుళ్లను, కుర్చీలు ఏర్పాటు చేసి బహిరంగంగా మద్యం సేవనానికి అవకాశం కల్పిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో రాత్రివేళల్లో పెద్ద ఎత్తున గుంపులుగా చేరి హంగామా చేస్తున్నట్లు చెబుతున్నారు.కొన్ని వైన్స్ షాపులు పర్మిట్ గదుల పరిమితులను పట్టించుకోకుండా పెద్ద హాళ్లు ఏర్పాటు చేసి భారీ సంఖ్యలో మద్యం ప్రియులను కూర్చోబెడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది నిబంధనలకు విరుద్ధం. భారీ స్థాయిలో షెడ్లను ఏర్పాటు చేసి మినీ బార్లుగా తీర్చిదిద్ది మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.అంతేగాకుండా పార్కింగ్ స్థలాల్లో కార్లలోనే మద్యం సేవించడం, షాప్ సిబ్బంది కార్ల దగ్గరకే వెళ్లి మద్యం అందించడం బహిరంగంగా కొనసాగుతుంది. ఇది చట్టాలను బహిరంగంగా ఉల్లంఘించడమేనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం యజమానులు ధనార్జనే ధ్యేయంగా ఇష్టారీతిగా అమ్మకాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మద్యం వ్యాపారులు బహిరంగంగా అక్రమాలకు పాల్పడుతున్నాఅబ్కారీ శాఖ షరా మామూళ్ళే అన్నట్లుగా వ్యవహరిస్తోంది. నెలవారీగా సంబంధిత అధికారులకు పెద్ద ఎత్తున మామూళు ్ళ అందుతున్నాయని, అందుకే మద్యం దుకాణాల వైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా విజిలెన్స్ అధికారులతో పాటు ఎక్సైజ్, పోలీసు అధికారులు వెంటనే ప్రత్యేక తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# తల్లిని తిడుతున్నాడని తమ్ముడి హత్య



హైదరాబాద్ చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సొంత తమ్ముడు షాప్దాన్ హుస్సేన్ ను అన్న హాషిం హుస్సేన్ హత్య చేసాడు. బుధవారం ఉదయం 5 నుంచి 6 గంటల మధ్యలో అజంపుర ముస్లిం మెటర్నటీ హాస్పిటల్ బ్యాక్ సైడ్ చోటు చేసుకుంది మృతుడు నిత్యం తాగి వచ్చి తల్లిని తిట్టేవాడు. ఈ క్రమంలో విసుగు చెంది అన్న హత్య చేసినట్లు తెలుస్తోంది. చాదర్ ఘాట్ ఉస్మాన్ పురా లో నివసముండే అన్నదమ్ములు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నాడు. చాదర్ ఘట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# రైతులను ముంచేస్తున్న నకిలీ విత్తనాలు

హైదరాబాద్, ఏప్రిల్ 15, రైతన్న నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని అక్ర మ విత్తన వ్యాపారులు మళ్లీ పడగ విప్పుతున్నారు. ప్రభుత్వం కఠినంగా నిషేధించిన హెచ్టీబీటీ లేదా 'గ్లైసిల్' పత్తి విత్తనాలు మార్కెట్లో గుట్టుచప్పుడు కాకుండా అమ్ముడవుతున్నాయి. గత ఏడాదితో పోలి స్తే ఈ సీజన్లో వీటి వాడకం దాదాపు 25 నుంచి 30 శాతం వరకు పెరిగినట్టు వ్యవసాయరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.నిషేధిత విత్తనాలు ప్రధానంగా పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నాయి. మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల మీదుగా భారీ గా గ్లైసిల్ విత్తనాలు రాష్ట్రంలోకి వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా, ఎన్టీఆర్, గుంటూ రు జిల్లాల పరిసర ప్రాంతాల నుంచి ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు ఈ విత్తనాల రవాణా యథేచ్ఛగా సాగుతున్నది. కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు ప్రాంతం నుంచి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల్లోకి కూడా అక్రమంగా విత్తనాలు చేరుతున్నాయి. అధికారుల దాడుల్లో కొంతమేర విత్తనా లు పట్టుబడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో విక్రయాలు మాత్రం ఆగడం లేదని సమాచారం.గ్లైసిల్ పత్తి విత్తనాలను ప్రభుత్వం నిషేధించింది. అయితే ఏంటట.. అంటూ వ్యాపారులు హెచ్టీబీటీ అని పిలిచే ఈ పత్తి విత్తనాలను మార్కెట్లో గుట్టుచప్పుడు కాకుండా అమ్ముతున్నారు. అంతేకాదు ఈ సీజన్లో ఈ విత్తనాల వాడకం 30 శాతం వరకు పెరిగింది! మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల నుంచి రాష్ట్రంలోకి భారీగా గ్లైసిల్ పత్తి విత్తనాలు అక్రమంగా రవాణా అవుతున్నాయి.గ్లైసిల్ విత్తనాలకు వాడే గ్లైఫోసేట్ రసాయనం కార ణంగా నేలలో ఉండే 'నైట్రోజన్ ఫిక్సింగ్' బ్యాక్టీరియా సుమారు 40 శాతం వరకు తగ్గిపోతున్నట్లు నిపుణులు చెబుతున్నా రు. దీనితో భూమి నిస్సారంగా మారుతున్నది. భవిష్యత్తులో పంటలు పండక భూములన్నీ ఎడారిగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక, మహారాష్ట్రలో గడ్డి మందుపై నిషేధం లేకపోవడంతో అక్కడి నుంచి కొంతమంది తెచ్చి ఇక్కడి రైతులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. ప్రారంభంలో కలుపు నివారణ ఖర్చు త గ్గుతుందని రైతులు భావించినప్పటికీ, మూ డేండ్ల తర్వాత భూమి నిస్సారంగా మారడంతో ఖర్చు ఎకరాకు రూ. 10,000 నుంచి రూ.15,000 వరకు పెరుగుతున్నది.గ్లైఫోసేట్ వంటి ఘాటైన రసాయనాల వల్ల నేలలోని మేలు చేసే సూక్ష్మజీవులు నశించి భూమి నిస్సారంగా మారుతుంది. భవిష్యత్తులో పంటలు పండని ఎడారిగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పంటలపై స్ప్రే చేసే కలుపు సంహారక మందుల వల్ల గాలి కాలుష్యం పెరిగి, వాటిని పీల్చే రైతులు, కార్మికుల ఊపిరితిత్తులు దెబ్బతింటాయని చెబుతున్నారు. చర్మ వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం పొంచి ఉన్నద ని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అనుమతి లేని విత్తనాలను అమ్మడం, వాడటం చట్టప్రకారం నేరం. పట్టుబడితే జరిమానాలతోపాటు జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందిఇప్పటికైనా మన నేలను కాపాడుకోవడం ప్రభుత్వంతోపాటు మనందరి బాధ్య త. భూదేవిని రక్షించాలంటే అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గ్లైసిల్ విత్తనాల మూలాలను అణచివేయాలి. అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైతులు కూడా తక్షణ లాభాల కంటే నేల ఆరోగ్యాన్ని ముఖ్యంగా భావించాలి. వ్యవసాయశాఖ సమన్వయంతో సరిహద్దుల వద్ద నిఘా పెంచి, గ్రామాల్లో గ్లైసిల్ వాడకం వల్ల కలిగే నష్టాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.గ్లైసిల్ విత్తనాలకు వాడే గ్లైఫోసేట్ రసాయనం కారణంగా నేలలో ఉండే 'నైట్రోజన్ ఫిక్సింగ్' బ్యాక్టీరియా సుమారు 40 శాతం వరకు తగ్గిపోతున్నట్టు నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రజారోగ్యానికి ముప్పు

ఈ విత్తనాలకు వాడే రసాయనాలు, పంటపై పిచికారీ చేసే మందుల వల్ల వ్యవసాయ కార్మికుల్లో శ్వాసకోశ, చర్మ సంబంధిత వ్యాధులు 20 శాతంపైగా ఎక్కువగా నమోదవుతున్నాయని ప్రాథమిక అధ్యయనాలు చెబుతున్నాయి.

నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కేసులేగ్లైసిల్ పత్తి విత్తనాలు, గ్లైఫోసేట్ వంటి నిషేధిత గడ్డి మందులు వాడటం వల్ల భూసారం దెబ్బతిం టుంది. అవి మనుషుల ఆరో గ్యానికి కూడా ప్రమాదకరం. రైతు లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే నాణ్య మైన పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలి. నిషేధిత విత్తనాలు వాడితే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. మేము తనిఖీలు నిర్వహిస్తున్నాం అని వ్యవసాయ శాఖ అధికారులు చెబు తున్న ప్పటికీ, అవి చిన్నపాటి వ్యాపారులకే పరిమితమ వుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ దందా వెనుక ఉన్న అసలైన పెద్దలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకంజ వేసు _న్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆదిలాబాద్ జిలా _వ్యాప్తంగా వేల ఎకరాల్లో గ్లైసిల్ పత్తి సాగవు తున్నట్టు అంచనా ఉన్నా, చర్యలు మాత్రం నామ మాత్రంగానేఉన్నాయనిరైతులు అంటున్నారు. నాణ్యమైన విత్తనాలు వేసుకున్న రైతులు సకా లంలో పత్తి పంటను కోయగా, గ్లైసిల్ విత్తనాలు వాడిన రైతుల పంట మాత్రమే ఆలస్యంగా చేతికి వచ్చిందని చెబుతున్నారు. దీంతోపాటు మహా రాష్ట్రలో గడ్డి మందుపై నిషేధం లేకపోవడంతో అక్కడి నుంచి తెచ్చి ఇక్కడి రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నట్టు తెలిసింది.

# 43 డిగ్రీలు దాటిన ఎండలు

నల్గొండ, ఏప్రిల్ 15, తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. ఏప్రిల్ నెల సగం కూడా గడవకముందే భానుడు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయి. సాధారణంగా మే నెలలో ఉండే ఎండలు ఇప్పుడు ఏప్రిల్లోనే కనిపిస్తుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అత్యధికంగా 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే ఐదు రోజుల్లో ఎండలు 45 డిగ్రీలు దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ప్రజలకు జాగ్రత్తలు సూచించారు.తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. ఏప్రిల్ మధ్యలోనే ఎండలు ఇలా ఉంటే మే నెల పరిస్థితి ఏంటని ప్రజలు భయపడిపోతున్నారు. తీవ్రమైన ఎండలకు తోడు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తూ ఉపశమనం పొందుతున్నారు. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం.. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్ను దాటి నమోదయ్యాయి. ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రత మొదలవుతుండగా.. మధ్యాహ్నం 12 తర్వాత బయటకు రావాలంటే బెంబేలెత్తాల్సిన పరిస్థితులు ఉన్నాయి.రాష్ట్రవ్యాప్తంగా నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అడవి దేవులపల్లి మండలంలో అత్యధికంగా 43.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. జగిత్యాల జిల్లా కోరుట్లలో 43.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. ఆ తర్వాత నిర్మల్ 43.3 డిగ్రీల సెల్సియస్, నిజామాబాద్ 43.3, ఆదిలాబాద్ 43.2, సిద్దిపేట 42.9, కామారెడ్డి 42.8, కరీంనగర్ 42.8, మంచిర్యాల 42.8, సిరిసిల్ల 42.8, సంగారెడ్డి 42.8, గద్వాల 42.7, ఆసిఫాబాద్ 42.7, నాగర్ కర్నూల్ 42.7, పెద్దపల్లిలో 42.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు రికార్డయినట్లు చెప్పారు. మరో ఐదు రోజుల పాటు ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైగా నమోదవుతాయని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.గత కొద్దిరోజులుగా విపరీతంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. తీవ్రమైన ఎండలు ఉంటున్న నేపథ్యంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటికి రావొద్దని కోరారు. 'ప్రజలందరూ ఉదయం 6 నుండి 10 గంటల వరకు మీ మీ పనులను ముగించుకుని ఇంటివద్దే ఉండడం శ్రేయస్కరం. తప్పని పరిస్థితులలో బయటికి వచ్చినట్లయితే.. తల మీద టోపీ, లేదా టవల్, లేదా మరేదైనా వస్త్రాలు ఉపయోగించడం అవసరం, సురక్షితం కూడా. ఈ విధమైన చర్యలు తీసుకొనట్లైతే ఎండదెబ్బకు గురి అయ్యే అవకాశం ఉంటుంది. చాలా మంది ఎండదెబ్బ తగిలి అస్వస్థతలకు గురవుతున్నారు.ఈ మధ్య మేం గ్రామాలలో పర్యటించినప్పుడు కూడా ఈ విషయాలు మా దృష్టికి వచ్చాయి. ఎండదెబ్బకి ఎవరు కూడా గురికాకూడదు.. అది అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం కూడా పంచాయత్ రాజ్ శాఖ నుంచి మేజర్ గ్రామ పంచాయతీలలో, మండల కేంద్రాలలో చలివేంద్రాలు పెట్టి గ్రామాలలో కాని పట్టణాలకు కానీ వచ్చే వారికి మంచి నీరు అందించే లక్ష్యంతో మా పంచాయత్ రాజ్ కమిషనర్ ద్వారా జిల్లా పంచాయతి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.' అని సీతక్క వెల్లడించారు.

# శ్రీహరి అరెస్టును ఖండించిన ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్



మాజీ ముఖ్యమంత్రి జగన్ గారి సి.పి.ఆర్.ఒ శ్రీహరి అరెస్టును ఎన్టీఆర్ జిల్లా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ కక్షసాధింపుల నేపథ్యంలోనే శ్రీహరి పై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరుగుతోందని విమర్శించారు. సోషల్ మీడియా లో పోస్ట్ చేసిన ఫోటోల ఆధారంగా చిత్తూరులో కేసు నమోదు చేసి, నేడు పోలీసులు శ్రీహరిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.ప్రజాస్వామ్యంలో అభిప్రాయాలను వ్యక్తపరచడం ప్రతి ఒక్కరి హక్కు అని, ఆ హక్కును అణచివేయడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించడం సరైంది కాదని పేర్కొన్నారు. వైస్సార్సీపీ నేతలు, కార్యకర్తలపై ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రజలు తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు.ఈ అరెస్టును తక్షణమే వెనక్కి తీసుకొని, శ్రీహరి ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదం ఓ వ్యక్తి పరిస్థితి విషమం

అమరావతి కృష్ణయ్యపాలెం, వెంకటపాలెం, మధ్యలో ఉన్న నూతన బ్రిడ్జి కి ఆనుకొని ఉన్న ప్రమాదకర రోడ్డు లో ఓ ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. ఓ వ్యక్తి పరిస్థితి విషమంగా వుంది. ఆ రహదారిలో వెళ్తున్న హైకోర్టు లాయర్లు, సచివాలయం ఉద్యోగులు గాయపడిన ఇరువురని అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. నిత్యం రద్దీగా ఉండే రహదారుల్లో ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటన్నారు.

# గంజాయి బ్యాచ్ అరెస్టు





శామీర్ పేట మేడ్చల్ జిల్లా, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొల్తూరులో గంజాయి అమ్ముతున్న ముఠాను ఎస్ఓటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొల్తూరు నుంచి తుర్కపల్లి వెళ్లే ఓ గ్రౌండ్లో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి అమ్ముతున్నట్లు ముందస్తు సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. కొల్తూర్ ప్రాంతాల్లో13 మంది గంజాయి అమ్ముతుండగా పోలీసులు దాడులు చేశారు. ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకోగా మరో ఏడు మంది పరారయ్యారు. వీరి వద్దనుండి సుమారు రెండు లక్షల వరకు విలువ చేసే 3 కిలోల గంజాయిని, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని తుర్కపల్లిలోని జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్కు అప్పగించారు.పట్టుబడిన వారంతా చుట్టూ పక్కల గ్రామాలకు చెందిన యువకులుగా గుర్తించారు.

## మద్యం మత్తులో కార్ రేసింగ్?

కృష్ణా జిల్లా పామర్రు ప్రధాన రహదారిపై ఆదివారం రాత్రి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు కార్లతో రేస్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డుపై అల్లర్లు సృష్టించారు. అతివేగంగా కార్లు నడుపుతూ ఇతర వాహనదారులకు భయాందోళనలు కలిగించారు.స్థానికుల సమాచారం ప్రకారం, పలుమార్లు ప్రమాదానికి దారి తీసే పరిస్థితులు ఏర్పడ్డప్పటికీ, సమయానికి పోలీసులు ఘటన స్థలానికి చేరుకోకపోవడం ఆందోళనకు గురి చేసింది. ముఖ్య రహదారిపై ఇటువంటి ఘటనలు జరగడం, పోలీసులు అందుబాటులో లేకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై అధికారులు స్పందించి, రాత్రివేళలలో గస్తీని పెంచాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సాగునీటి ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వరం, వెలిగొండ, హంద్రీనీవా సుజల స్రవంతి, పోలవరం-నలమల్ల సాగర్ లింక్, చింతలపూడి ఎత్తిపోతల, వరికపూడిశెల, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులపై సమీక్ష జరిపారు. రాష్ట్రంలో భూగర్భజలాల పెంపు, జల ధార, జల హారతి కార్యక్రమాల గురించి సమీక్షలో చర్చించారు. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్ 1, 2 పనులను వచ్చే ఏడాది మార్చి లోగా పూర్తి చేయాలని నిర్దేశించారు.

ట్విన్ టన్నెల్స్ లైనింగ్ పనులు 77 , అప్రోచ్ చానల్ ఎర్త్ వర్క్ పనులు 98 శాతం, హెడ్ రెగ్యులేటర్ కాంక్రీట్ పనులు 71 శాతం, ఇరిగేషన్ టన్నెల్ లైనింగ్ 76 శాతం పూర్తైనట్టు అధికారులు సీఎంకు వివరించారు. కేఎల్ బండ్ ఎర్త్ వర్క్, ఎంబార్క్మెంట్ పనులు ఈ ఏడాది జూన్ కల్లా పూర్తి చేస్తామని వివరించారు. ఆర్ అండ్ ఆర్ కి సంబంధించి 49 కాలనీలు ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి, మరో 20 కాలనీలు 2027 ఏప్రిల్ కల్లా పూర్తి చేయనున్నట్టు వెల్లడించారు. మొదటి దశలో మొత్తం 38,060 నిర్వాసిత కుటుంబాలకు, ఇప్పటివరకు 16,763 కుటుంబాల తరలించాం. ఈ ఏడాది ఆగస్ట్ నాటికి 8,518 కుటుంబాలు, 2027 ఏప్రిల్కు 12,779 కుటుంబాలు తరలించాలని సీఎం సూచించారు. ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.27,089 కోట్లు వ్యయం అయినట్టు వెల్లడించారు. మరో రూ.5,108 కోట్లతో సివిల్, ఆర్ అండ్ ఆర్ పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. వెలిగొండ స్టేజ్ 1కు సంబంధించి హెడ్ రెగ్యులేటర్ కాంక్రీట్ పనులు 74 శాతం, టన్నెల్ 2 బెంచింగ్ 94 శాతం, లైనింగ్ 66 శాతం, ఫీడర్ కెనాల్ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ 84 శాతం, లైనింగ్ 8 శాతం పూర్తి అయింది. పురోగతిలో తీగలేరు కెనాల్ హెడ్ రెగ్యులేటర్ గేట్లు, ఈస్టర్న్ మెయిన్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్, డైవర్షన్ రోడ్ పనులు కొనసాగుతున్నాయి. మొత్తం వెలిగొండ పనులు జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యం, దీనికి రూ.2,042 కోట్లు వ్యయం కానుందని అంచనా వేస్తున్నామని అన్నారు.

## జెనెసిస్ పాఠశాలలో అరైవ్ అలైవ్ అవగాహనా సదస్సు

హైదరాబాద్ సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జెనెసిస్ పాఠశాలలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి అదనపు డిసిపి సుదర్శన్ హాజరై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరగా బయలుదేరండి , నిదానంగా వెళ్లండి, సురక్షితంగా చేరుకోండిఅనే నినాదాన్ని అదనపు డీసీపీ సుదర్శన్ గుర్తు చేశారు.హెల్మెట్ ధరిస్తే జుట్టు రాలిపోతుందనేది కేవలం అపోహ మాత్రమేనని, హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాలకే ముప్పు తెస్తుందని హెచ్చరించారు. ప్రాణం ఉంటేనే కుటుంబానికి భరోసా ఉంటుందని గుర్తు చేశారు.ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాల్లో ఎక్కువగా యువత, విద్యార్థులే బాధితులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వారిలో మార్పు తెచ్చేందుకు ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి పోలీసులు విద్యార్థులు స్కూల్ యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు

## ఆర్డీవో కార్యాలయం ముందు కవిత భారీ ధర్నా



వికారాబాద్ జిల్లా ఆర్డీఓ ఆఫీస్ ముందు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. పరిగి మండలం కాడ్లాపూర్, రాపోలు గ్రామాల రైతుల సాగు భూములను 'ఇండస్ట్రియల్ కారిడార్' పేరుతో ప్రభుత్వం బలవంతంగా లాక్కుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమ్మతి లేకుండా భూసేకరణ చేయడం తప్పు అని ఈ ప్రక్రియను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆర్డీఓ ఆఫీస్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీతో ధర్నా చేపట్టారు. రైతులకు భూములు ఇవ్వకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని డిమాండ్ చేశారు. వికారాబాద్ ఆర్డీఓ ఆఫీస్ ముందు భారీగా పోలీసులు మోహరించారు. ఈ ధర్నాకు భారీగా తరలి వచ్చిన భూములు కోల్పోతున్న రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

### మే 01 నుండి 09 వరకు న్యూఢిల్లీ శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

### భక్తిరసముతో విరాజిల్లనున్న దివ్య ఉత్సవాలు

శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మే 01 నుండి 09వ తేదీ వరకు శ్రీ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు ఏప్రిల్ 30న అంకురార్పణం జరుగనుంది.బ్రహ్మోత్సవాల ముందు భాగంగా ఏప్రిల్ 28న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం (ఆలయ శుద్ధి) నిర్వహిస్తారు. మే 01వ తేదీ రాత్రి 09.00 గంటల నుండి 10.30 గంటల మధ్య మిధున లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజు ఉదయం 8.00 నుండి 9.00 గంటల వరకు, రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. మే 10వ తేదీ సాయంత్రం 6.00 నుండి రాత్రి 8.00 గంటల వరకు పుష్పయాగం నిర్వహించబడుతుంది.

# పూజల పేరిట రూ.10 లక్షల మోసం?

## ప్రధానోపాధ్యాయుడు రిమాండ్‌కు

మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లాలో పూజల పేరుతో డబ్బులు తీసుకుని మోసం చేసిన కేసులో ఒక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని పోలీసులు రిమాండ్‌కు తరలించిన ఘటన వెలుగులోకి వచ్చింది. స్టేషన్ గుంద్రాతి మడుగు కు చెందిన జాడ్పోడ్ ప్రతాప్, రాజోలు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఈ మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.2025 సంవత్సరంలో తునగర్ నాగేశ్వరరావు అనే వ్యక్తి వద్ద పూజలు నిర్వహిస్తానని చెప్పి రూ.10 లక్షలు తీసుకున్నట్లు తెలుస్తోంది. అనంతరం ఆ మొత్తాన్ని విరాళంగా ప్రకటిస్తే మరిన్ని విరాళాలు వస్తాయని నమ్మబలికి ఒప్పందం కుదుర్చుకుని మోసం చేసినట్లు బాధితుడు ఆరోపిస్తున్నాడు.తరువాత ఆ డబ్బులతో ఖమ్మం పట్టణంలో ఒక ఫ్లాట్ కొనుగోలు చేసినట్లు కూడా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇదే విధంగా పూజల పేరిట మరికొంతమందిని మోసం చేసినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.ఈ వ్యవహారంపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం కురవి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సమాచారం.

### ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదల..!

### ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేష్..!

విజయవాడ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాలు బుధవారం నాడు మంత్రి లోకేష్ విడుదల చేసారు. ఈ ఏడాది ఫలితాల్లో రికార్డు స్థాయి ఉత్తీర్ణత నమోదయింది. ఇంటర్మీడియట్ 1వ సంవత్సరం 77% పాస్ శాతం ? 12 ఏళ్లలో అత్యధికం..! ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం 81% పాస్ శాతం ? 12 ఏళ్లలో రెండవ అత్యుత్తమం..! ప్రభుత్వ, ప్రభుత్వ ఆధీన జూనియర్ కళాశాలల్లో విశేష పురోగతి సాధించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో లో ఇంటర్మీడియట్ 1వ సంవత్సరం 54% ? 12 ఏళ్లలో అత్యధికం సాధించింది. ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం 68% ? 12 ఏళ్లలో రెండవ అత్యుత్తమం.

### తిరుపతిలో క్రీడా ప్రాంగణాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేష్,

తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు క్రీడా ప్రాంగణం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భాను ప్రకాష్, ఆరణి శ్రీనివాసులు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి, బీజేపీ నాయకుడు భాను ప్రకాష్, జనసేన నాయకుడు పసుపులేటి హరిప్రసాద్, సుగుణమ్మ, సాప్ చైర్మన్ రవి నాయుడు పాల్గొన్నారు. క్రీడాకారులకు ఆధునిక సదుపాయాలు అందించే ఈ ప్రాంగణం యువతకు ఎంతో ఉపయోగపడుతుందని నాయకులు తెలిపారు.

# మదర్ డైరీలో విచారణ ప్రారంభం


హయత్ నగర్ లోని మదర్ డైరీ లో రంగారెడ్డి జిల్లా డిసిఓ సుధాకర్ తనిఖీలు చేపట్టారు. పాలకవర్గం, డెయిరీ ఎమ్ డి అవినీతికి పాల్పడ్డారని వస్తున్న ఆరోపణలపై విచారణ కమిటీ వేసిన ప్రభుత్వం సుధాకర్ ను విచారణ అధికారిగా నియమించింది. ఈ రోజు నుండి 4 రోజుల పాటు పాలకమండలి, డైరీ ఎండీ నీ మరియు గత 10 సంవత్సరాలు పనిచేస్తున్న సిబ్బందిని విచారనా అధికారి సుధాకర్ దశల వారీగా విచారణ చేయనున్నారు,మదర్ డైరీ లో గత 10 సంవత్సరాలుగా పాల కొనుగోళ్లు అమ్మకాలు లావాదేవీలు ఆడిటింగ్ తదితర అంశాలపై విచారణ చేయనున్నారు. మరో మూడు రోజుల పాటు విచారణ అనంతరం ప్రభుత్వానికి పూర్తి విచారణ నివేదికని అందించనున్నట్లు అధికారి తెలిపారు.

## మహిళ హత్యకేసులో నిందితులు అరెస్టు



గుంటూరు మహిళా మిస్సింగ్ కేసు లో పోలీస్ దర్యాప్తులో హత్య జరిగినట్లుగా నిర్ధారణ అయింది. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ పాత గుంటూరు యాదవ బజారు లో నివాసం ఉండే వెంకాయమ్మ తన చిన్న కూతురు రమాదేవి కనపడట్లేదు అనీ పాత గుంటూరు పోలీసులకు పిర్యాదు చేసింది. దర్యాప్తు చేపట్టిన పాత గుంటూరు పోలీసులు సంఘం జాగర్లమూడి కాలువలో మహిళా మృతదేహం ఉంది అన్న సమాచారంతో అక్కడి వెళ్లారు. మృతురాలు పాత గుంటూరులో మిస్సింగ్ అయిన ఆకుల రమాదేవిగా గుర్తించారు. ఆకుల రమాదేవి భర్త శ్రీనివాస్ చనీపోవడంతో ఎనముల సురేష్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉంది. సురేష్ లాయర్ గా గుంటూరు లో ప్రాక్టీస్ చేస్తున్నాడు.. రమాదేవి కి గవర్నమెంట్ జాబ్ ఇప్పిస్తానని సురేష్ నమ్మబలికి 25 లక్షలు దాకా రమాదేవి నుండి కాజేశాడు. రమాదేవి ఇచ్చిన డబ్బులు కోసం సురేష్ తో గొడవ పడటంతో పథకం ప్రకారం రమాదేవి నీ సురేష్ మరియు అతని స్నేహితుడు కొల్లిపర శేఖర్ హత్య చేశారు శ్రీశైలం వెళ్దాం అనీ నమ్మబలికి రమాదేవి నీ పిలిపించి కర్రతో తలపై కొట్టి హత్యచేశారు. మృతదేహాన్ని సంఘం జాగరలమూడి కాలువలో పడివేసి వెళ్లిపోయారు. ముద్దాయిలు నేరం ఒప్పుకోవడంతో ఇద్దరు నిందితులను రిమాండ్ కి తరలిస్తున్నామని అన్నారు.

## ఇంటర్ ఫలితాల షాక్ ఫెయిల్ కావడంతో విద్యార్థి ఆత్మహత్యాయత్నం పరిస్థితి విషమం



పోరుమామిళ్ల మండలం చిన్నాయపల్లె గ్రామానికి చెందిన బాబు అనే విద్యార్థి ఇంటర్ ఫలితాలు విడుదల కావడంతో ఫెయిల్ అయిన బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.కుటుంబ సభ్యులు గమనించి వెంటనే అతన్ని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతున్న సమయంలో అతని పరిస్థితి విషమించడంతో, మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు.ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనకు గురై రోదనలు మిన్నంటాయి. ఆసుపత్రి ప్రాంగణంలో ఉద్విగ్న వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా డాక్టర్ నాగలక్ష్మిని వివరణ కోరగా, విద్యార్థి తీసుకున్న పాయిజన్ అత్యంత ప్రమాదకరమైనదని, రిమ్స్‌కు తరలించే వరకు అవసరమైన ఇంజక్షన్లు, మెడిసిన్లు అందుబాటులో ఉంచామని, ప్రస్తుతం పరిస్థితి తీవ్రమైనదిగా ఉందని తెలిపారు.

### మోండా లో రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నేడు మోండా డివిజన్ లో 28 లక్షల రూపాయలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు పనులను అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో హైదరాబాద్ నగరంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మోండా డివిజన్ లో మెరుగైన మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత దక్కడం సంతోషంగా ఉందని చెప్పారు.

### కదిరిలో పేలిన గ్యాస్ సిలిండర్లు.. నలుగురి మృతి

కదిరి సత్యసాయి జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు చనిపోయారు. మొదట ఒక ఇంట్లో పొగ రావటం తో పొగ ఆర్పటానికి ప్రజలు వెళ్లారు. ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ లు పేలటం తో ఒక మహిళ తో సహా నలుగురు స్పాట్ లో చనిపోయారు . గ్యాస్ సిలిండర్ ల తో పాటు జిలెటిన్ స్టిక్స్ పేలినట్టు అనుమానిస్తున్నారు . ఘటనలో మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో చాలా మంది పరిస్థితి సీరియస్ గా వుంది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం వుంది.

## అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించిన అగ్నిమాపక కేంద్ర సిబ్బంది

### పోరుమామిళ్ల అగ్నిమాపక కేంద్రం



పోరుమామిళ్ళఅగ్నిమాపక వారోత్సవాల సందర్భముగా రెండవ రోజు న పోరుమామిళ్ళ ఆర్.టి.సి.బస్టాండు నందు ఇన్ చార్జీ ఆఫీసర్ యస్. గురయ్య వారి ఆద్వర్యములో సిబ్బంది, వాహనంతో వెళ్ళి బస్ స్టేషన్ నందు వున్న ప్రజలకు, బస్టాండు నందు వున్న అంగడి యజమానులకు, అంబేద్కర్ సర్కిల్ నందు ప్రజలకు, అంగడి యజమానులకు అగ్నిమాపక నిరోధక చర్యల గురించి వివరముగా తెలియజేసి కరపత్రాలను పంచి అవగాహన కల్పించడమైనది. కార్యక్రమములో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. అగ్నిప్రమాదము జరిగిన వెంటనే 101కి సమాచారం తెలియజేయండి

## టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన నారా లోకేష్ కు

### మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా శుభాకాంక్షలు



కడప నాయకత్వం అంటే కేవలం పదవి కాదు.. లక్షలాది కార్యకర్తల బాధ్యతని నిరూపిస్తూ, యువగళం పాదయాత్రతో పార్టీకి నూతన చైతన్యాన్ని నింపి, తన భుజస్కందాలపై పార్టీ భవిష్యత్తును మోస్తున్న నిత్య శ్రామికుడు ప్రస్తుత టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ గా, ఎంపికైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడుకి మాత్రమే సాధ్యమని మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బిరాబోయే తరాల ఆశాకిరణమై, కార్యకర్తల భవిష్యత్తు కోసం అనుక్షణం తపించే వ్యక్తి మన నారా లోకేష్ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టి పసుపు సైన్యానికి దిక్సూచిగా నిలిచిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పుట్టా పేర్కొన్నారు.బిమీ సారథ్యంలో తెలుగు నేలపై పసుపు జెండా మరింత సగర్వంగా రెపరెపలాడుతు ఉందని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ భీమా వ్యక్తం చేశారు.

## చంద్రబాబు అత్యంత దుర్మార్గులు, నీచూడు అని ఎన్టీఆర్ చెప్పారు

తిరుపతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీడియా చీఫ్ పూడి శ్రీవారి అరెస్ట్ ను టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఖండించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఛీప్ పిఆర్ఓ పూడి శ్రీహరి అక్రమంగా అరెస్టు చేసి కుప్పం తీసుకెళ్తున్నారు. .సాక్ష్యత్తు ఛీప్ పిఆర్ఓ అరెస్టు చేసామని చంకలు గుద్దుకొంటున్నారు చంద్రబాబు. చంద్రబాబు అత్యంత దుర్మార్గులు, నీచూడు అని ఎన్టీఆర్ చెప్పారు ...దగ్గుబాటి కూడా తన పుస్తకం లో చంద్రబాబు బాబు గురించి నీచంగా రాసారు ...చంద్రబాబు వాడుకోని వదిలేసే వ్యక్తి, వెన్నుపోటు దారుడని అన్నారు..నాదెండ్ల భాస్కర్ కూడా చంద్రబాబు రైల్వే స్టేషను లో జోబులు కొట్టేవాడని చెప్పారుపింగళి దశరధరామ్ హత్య వెనుక చంద్రబాబు హస్తం ఉంది ...చంద్రబాబు జీవితం అంత నేరాలు గోరాలే అని అయన అన్నారు. ...పూడి శ్రీహరి అరెస్ట్ ప్రజాస్వామ్య విలువలకు తీలోదకాలు ఇవ్వడమే. .1974 డిసెంబరు8 తేది బెనిపిట్ షో వేసాము ...బెనిఫిట్ షో టికెట్ కొనమని చంద్రబాబు ని అడగాము. .రెండు రూపాయలు తన ఫ్రేండ్ జోబులో డబ్బులు దొంగతనం చేసి ఇచ్చారు దానికి నేనేసాక్షి. చంద్రగిరి ఇంచార్జ్ గా చంద్రబాబు ను పెడితే పెట్రోల్ అమ్ముకున్న వ్యక్తి చంద్రబాబు. .నారామల్లి శివప్రసాద్, చంద్రబాబు క్లాస్ మెట్స్ ..ఓ నాటకంలో హీరో వేసం కోసం చనిక్కాయలు దొంగలించి టీచర్ లంచంగా ఇచ్చి హీరోవేసం కొట్టేసాడు చంద్రబాబు . అక్రమంగా అరెస్టలుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భయపడే ప్రసక్తి లేదు ...చంద్రబాబు మాకు వ్యక్తిగత కక్ష్యాలు లేదు. .వారు తీసుకొనే నిర్ణయాలు వల్ల ప్రజలు ఇబ్బందు పడుతున్నారు. వాటిపైనే మా పోరాటమని అన్నారు.

## కొండాపూర్ మసీద్బండ చౌరస్తాలో భారీగా గంజాయి చాక్లెట్ల పట్టివేత..

### సెక్యూరిటీ గార్డు అరెస్ట్..



హైదరాబాద్ గచ్చిబౌలి పోలీసులు మరియు శేరిలింగంపల్లి ఎస్ఓటి (రారూ) బృందం సంయుక్తంగా బీహార్కు చెందిన ప్రేమ్ ప్రకాష్ చౌదరి (43) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు..నిందితుడు స్థానిక ఎస్ఎంఆర్ వినయ్ (రాఓఖీ ఎతినిజీఎ) అపార్ట్మెంట్లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. నిందితుడి నుంచి 1227 గ్రాముల గంజాయి చాక్లెట్లు మరియు 147 గ్రాముల ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు.

## ఇంటర్మీడియేట్ పరీక్ష ఫలితాల్లో సత్తాచాటిన ఆత్మకూరు కస్తూరిబా గాంధి విద్యాలయ బాలికల కళాశాల

నంద్యాల ఆత్మకూరు మండలం కస్తూరిబా గాంధీ విద్యాలయ బాలికల కళాశాల యందు బైపిసి గ్రూప్ 2025 - 26 సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ 81% ఫలితాలను, సెకండ్ ఇయర్ లో 97% ఫలితాలతో ఘనవిజయం సాధించారని కేజీబీవీ ప్రిన్సిపల్ వి.శ్యామల తెలియజేశారు. సెకండ్ ఇయర్ 97% ఫలితాలతో జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచిందని అన్నారు. సెకండ్ ఇయర్ 30 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, సెకండ్ ఇయర్ ఫలితాలలో 973/1000 మార్కులతో ఎం. మౌనిక మొదటి స్థానంలో, 942/1000 మార్కులతో ఎస్.స్వీటీ గ్లోరీ సుజిత ద్వితీయ స్థానంలో, 929/1000 మార్కులతో ఎస్.కళ్యాణి తృతీయ స్థానంలో నిలిచారు. ఫస్ట్ ఇయర్లో 37 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ఫస్ట్ ఇయర్ నందు జి.దుర్గ 445 మార్కులకు 442 మార్కులతో మొదటి స్థానంలో నిలిచిందని, ద్వితీయ స్థానంలో ఈ.హర్షిత 416/445 మార్పులతో ప్రభంజనం సృష్టించారని, ఇంత మంచి మార్కులు రావడంతో ఉపాధ్యాయులను, సిబ్బందిని, మంచి ఫలితాలను సాధించిన విద్యార్థుల పట్ల కేజీబీవీ ప్రిన్సిపల్ వి.శ్యామల ఆనందం వ్యక్తపరుస్తూ అభినందించారు.

## రానున్న రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువవుతుంది ఏపీ ఎస్ ఎండి ఎం డీ ప్రకార్ జైన్

కడప రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎండ తీవ్రత మరింత ప్రభావం చూపుతుందని ఏపీ ఎస్ డి ఎం ఎ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. మంగళవారం కడప జిల్లా ఒంటిమిట్టలో 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని, అలాగే 262 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు ఆయన వెల్లడించారు.బుధవారం రాయలసీమ,కోస్తా జిల్లాల్లో 42-44శీఅ మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైందుకు అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం4,విజయనగరం19,మన్యం 14, అల్లూరి1, పోలవరం 4, అనకాపల్లి 2, కాకినాడ 1,తూర్పుగోదావరి 1 మండలాల్లో(46) తీవ్రవడగాలులు, మరో 73 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు.ఎండ తీవ్రత, ఉక్కపోత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కర్నూలు(జి) లద్దగిరి, నంద్యాల(జి) సంజామల 44. 2శీఅ, తిరుపతి(జి) వరదయ్యపాలెంలో 43.8శీఅ, మార్కాపురం(జి) అనుమలపల్లిలో 43 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు.

## తెలంగాణలో పునర్విభజనతో కొత్త స్థానాలు..

### రిజర్వేషన్లు ఇవే-ఈ సీట్ల కుదింపు..!!

హైదరాబాద్ తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మారిపోనుంది కేంద్రం మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటుగా డీ లిమిటేషన్ అమలుకు సిద్ధమైంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లుల ఆమోదం దిశగా కసరత్తు చేస్తోంది.

తెలంగాణ సీఎం రేవంత్ నియోజకవర్గాల పెంపును వ్యతిరేకిస్తున్నారు. కాగా, కేంద్రం ఇప్పటికే 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజనకు సిద్ధమైంది. దీంతో కొత్తగా వచ్చే ఎంపీ స్థానాలు రిజర్వేషన్ల పైన దాదాపు స్పష్టత వచ్చింది.కేంద్రం 2029 ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లతో పాటుగా నియోజకవర్గాల పునర్విభజన అమలు చేసే విధంగా కేంద్రం కసరత్తు చేస్తోంది.

2029 లోనే ఈ కొత్త నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగేలా ప్లాన్ చేస్తున్నారు. కాగా,మహిళా బిల్లుకు మద్దతు ఇస్తున్న సీఎం రేవంత్..కాంగ్రెస్ పార్టీ డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తోంది. కేంద్రం ప్రతిపాదించిన డీలిమేటషన్ తో తెలంగాణలో ప్రస్తుతం ఉన్న17 లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య 26కి చేరనుంది. కాగా 2011 జనాభా లెక్కల మేరకు నియోజకవర్గాల పెంపు జరగనుండటంతో, కొత్త నియోజకవర్గాల పైన స్పష్టత వచ్చింది. ఈ లెక్క ప్రకారం రంగారెడ్డి ఉమ్మడి జిల్లా 52,96,741 జనాభాతో రాష్ట్రంలో మొదటిస్థానంలో, ప్రస్తుతం మల్కాజిగిరి, చేవెళ్ల, భువనగిరి, సికింద్రాబాద్ లోకసభ నియోజకవర్గాలు పరిధిలో విస్తరించి ఉంది. వీటి పరిధులన్నీ పూర్తిగా మారిపోనున్నాయి. అదే విధంగా రాష్ట్రంలో హైదరాబాద్, మల్కాజ్ గిరి, సికింద్రాబాద్, భువనగిరి నియోజకవర్గాల పరిధిలో జనాభా అధికంగా ఉన్నారు. కాగా, దీనిని దృష్టిలో ఉంచుకుని వీటిని విభజించి కొత్తగా నాలుగు లోక్ సభ స్థానాలుగా పెంచే అవకాశం కనిపిస్తోంది. మల్కాజ్ గిరి దేశంలోనే అధికంగా ఓటర్లు ఉన్న నియోజకవర్గం కావటంతో ఇది రెండు స్థానాలుగా మారనుంది.డీలిమిటేషన్ తో మారనున్న రాజకీయ ముఖచిత్రం:ఇక, ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలు వేరుచేసి కొత్తగా మరో రెండు స్థానాలు ఏర్పాటు కానున్నాయి. అదే విధంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో కొత్తగా మరొక స్థానం ఏర్పాటు కానుంది. ఇక, మహబూబ్ నగర్-నాగర్ కర్నూలు ను విభజించి మరో స్థానం ఏర్పాటు చేసే విధంగా కసరత్తు జరుగుతోంది. వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల పరిధిలో మరో రెండు స్థానాలు రానున్నాయి. ఇక మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందనుండటంతో రాష్ట్రంలో మహిళల కు 2029 ఎన్నికల నుంచి 9 స్థానాలు కేటాయించనున్నారు.

అదే విధంగా అసెంబ్లీ స్థానాల్లోనూ మహిళలకు 55 స్థానాలు ఇవ్వాల్సి ఉంటుంది. పార్లమెంట్ లో బిల్లు ఆమోదం తరువాత కేంద్రం డీ లిమిటేషన్ కమిటీ ఏర్పాటు చేయనుంది. అభిప్రాయ సేకరణ తరువాత..కేంద్రానికి ఇచ్చే నివేదిక..ప్రజాభిప్రాయం తీసుకున్న తరువాత ఈ కొత్త నియోజకవర్గాల పైన అధికారికంగా గెజిట్ విడుదల కానుంది.

దీంతో ఈ డీలిమిటేషన్ పైన రాజకీయంగా ఆసక్తి నెలకొంది.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం

### విద్యార్థులతో మానవహారం, రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ మరియు అవగాహన

### జిల్లా ఎస్పీ డి.జానికి,



మహబూబ్ నగర్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, మహబూబ్నగర్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ప్రభుత్వ పాఠశాల, పోలీస్ లైన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, విద్యార్థులతో కలిసి మానవహారం (ఊబీఎజీని అప్త్రజీతిని) ఏర్పాటు చేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ప్రధానంగా నిర్లక్ష్యం, అధిక వేగం మరియు ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.

అలాగే చిన్న వయస్సు నుండే విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, వారు బాధ్యత గల పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఇక్కడ తెలుసుకున్న రోడ్డు భద్రత నియమాలను తమ ఇళ్లలో తల్లిదండ్రులకు కూడా తెలియజేసి, వారితో చర్చించి, తూచా తప్పకుండా పాటించేలా ప్రోత్సహించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి:

### పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం








కరీంనగర్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక శాతవాహన యూనివర్సిటీలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవెన్యూ, మున్సిపల్, మరియు రవాణా శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల 3వ రోజు కార్యక్రమానికి జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అవగాహనతోనే ప్రమాదాల నివారణ: సిపి గౌస్ ఆలంఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. ఈ నెల 13 నుండి 18 వరకు కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం యువతే ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరమని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ 'డిఫెన్సివ్ డ్రైవింగ్' అలవాటు చేసుకోవాలని సూచించారు.ముఖ్య అంశాలు:మానవ తప్పిదాలే కారణం హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అపసవ్య మార్గాల్లో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.గణాంకాలు: జిల్లాలో గతేడాది 200 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించగా, అందులో ద్విచక్ర వాహనదారులే ఎక్కువ. పోలీసుల కఠిన చర్యల వల్ల ప్రమాదాల రేటు 17 శాతం తగ్గింది.ప్రభుత్వ ప్రోత్సాహం ఈ పథకం కింద ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో రూ. 1.5 లక్షల వరకు ఉచిత నగదు రహిత చికిత్స అందుబాటులో ఉంది. హిట్ అండ్ రన్ బాధితులకు కూడా ఆర్థిక సాయం అందుతుంది.రహ వీర్ పథకం: ప్రమాదం జరిగిన 'గోల్డెన్ అవర్'లో బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి ప్రభుత్వం రూ. 25 వేల బహుమతి అందజేస్తుంది.అనంతరం విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు మరియు ర్యాగింగ్ నిరోధక చట్టాలపై సిపి అవగాహన కల్పించారు.డ్రగ్ ఫ్రీ యూనివర్సిటీగా శాతవాహన వీసీ ఉమేష్ కుమార్,యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ. తమ విద్యాలయ ప్రాంగణం డ్రగ్ ఫ్రీగా ఉందని, ర్యాగింగ్ నిరోధానికి ప్రత్యేక కమిటీ పనిచేస్తోందని తెలిపారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు క్యాంపస్ అంతటా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ప్రతిజ్ఞ మరియు హెల్మెట్ల పంపిణీ:కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు విద్యార్థులకు యూనివర్సిటీ వీసీ ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి స్టేషన్ అధికారి ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, రిజిస్ట్రార్ సతీష్ కుమార్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రామకీర్తన హత్యకు సహకరించిన వారినీ అరెస్టు చేయాలి.

**బాధితుల నిరసన ఆందోళన పై అక్రమకేసులు ఎత్తివేయాలి.**

**రామకీర్తన హత్యపై నిష్పక్షపాత విచారణ జరగాలి.**

**బాధితురాలి కుటుంబసభ్యులను ఓదార్చి అండగా నిలబడతామన్న ఐద్వా, సిపిఎం, ప్రజా సంఘాల, వామపక్షాల నాయకులు.**

**"ఐద్వా" మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సావిత్రమ్మ డిమాండ్.**

కడప , కాజీపేట మండలం, అగ్రహారం గ్రామంలోని ప్రేమోన్మాది ఆవుల వెంకటేష్ చేతిలో తీవ్ర హత్యకు గురైన రామకీర్తన కుటుంబ సభ్యులను కలిసి జరిగిన సంఘటన విషయాలు తెలుసుకుంటున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సావిత్రమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ



సభ్యులు జీ.శివకుమార్ , "ఐద్వా" జిల్లా అధ్యక్షులు ఐ.ఎన్. సుబ్బమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ముంతాజ్ బేగం, సరస్వతి, జమీల, మోక్షమ్మ, ప్రేమ, విజయ కుమారి, సిఐటియు మాజీ జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాసులురెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, జేవీవీ సమత మహిళ విభాగం జిల్లా నాయకులు సరస్వతి, కామేశ్వరమ్మ సిఐటియు జిల్లా అధ్యక్షులు లక్ష్మీదేవి, రాజామణి, ఏ.పీ. మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.విజయలక్ష్మి, రవణమ్మ, మేరీ, ఏఐఎస్ఎఫ్ నాయకులు చంద్ర, సిపిఐ నాయకులు శ్రీరాములు, కాజీపేట సిపిఎం నాయకులు వెంకటసుబ్బయ్య, రాజశేఖర్ రెడ్డి , ఖీ.మటం సిపిఎం నాయకులు సునీల్, పత్రికా విలేకరులు తదితరులు ఉన్నారు. భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సావిత్రమ్మ మాట్లాడుతూ... ఈనెల తొమ్మిదవ తేదీ ఉదయం కడప జిల్లా ఖాజీపేట మండలం అగ్రహారం నందు ఇంటర్ చదువుతున్న రామకీర్తన అనే బాలికను సదరు మండలం ఆంజనేయకొటాలు గ్రామస్తుడు ఆవుల వెంకటేష్ గంజాయి, డ్రగ్స్ వ్యసనపరుడని గ్రామస్తులు తెలిపినట్లు వారన్నారు. హత్యకు సహకరించిన వారిని కూడా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధితుల కుటుంబంకు అండగా నిలబడి నిరసన తెలియజేసిన గ్రామస్తులపై అక్రమ కేసులు బనాయించడం సరైన చర్య కాదని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు.

## పోలీసుల వల్లే నేను ఆత్మహత్యాయత్నం చేసాను

వరంగల్ నేను ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి ఏసీపీ, సీఐ, ఎస్ఐలే కారణమని బాధిత మహిళ అరోపించింది. తన భర్తను అరెస్టు చేసి 12 రోజులుగా ఆచూకీ చెప్పడం లేదని, తనను కూడా వేధిస్తున్నారని మహిళ ఆత్మహత్యాయత్నం చేసింది. వరంగల్ జిల్లా దేశాయిపేటలో తన భర్తను అక్రమ కేసులో అరెస్టు చేసి, 12 రోజుగా ఆచూకీ తెలియజేయడంలేదని ఆరోపించింది. మామునూరు ఏసీపీ, ఎనుమాముల సీఐ, ఎస్ఐ తనను వేధిస్తున్నారని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు చెప్పింది.

## చెత్త సేకరణ వాహనాన్ని ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి...



కొలిమిగుండ్ల ఏప్రిల్ 15 కొలిమిగుండ్ల మండలంలోని పెట్టి కోట గ్రామంలో బుధవారం నాడు గ్రామంలో చెత్త సేకరణ కోసం నూతన వాహనాన్ని టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి గ్రామ టిడిపి నాయకులు అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. గ్రామంలో చెత్త సేకరణ కోసం నూతన ట్రాక్టర్ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని మూలే రామేశ్వర్ రెడ్డి అన్నారు. గ్రామ ప్రజలు కూడా సహకరించి తమ ఇళ్ల వద్ద ఉన్న చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త వాహనంలోనే చెత్తను వేసి గ్రామాభివృద్ధికి సహకరించాలని మూలే రామేశ్వర్ రెడ్డి అన్నారు. పెట్టికోట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు గొంగటి హుసేన్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, సత్యం రెడ్డి, ఎంపీడీవో దస్తగిరి, ఇంకా తదితర అధికారులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రెస్ట్ క్యాన్సర్‌పై అప్రమత్తతే ఆయుధం!

**అవగాహన లేకే ఆలస్యం?**

**ముందస్తు పరీక్షలే రక్షణ**

**క్లీనికల్ మీటింగ్‌లో అపోలో నిపుణుల సూచన**

చిత్తూరు, ఏప్రిల్ 15: మహిళల్లో వేగంగా విస్తరిస్తున్న బ్రెస్ట్ క్యాన్సర్పై ముందస్తు జాగ్రత్తలే ప్రాణాలను కాపాడగలవని వైద్య నిపుణులు హెచ్చరించారు. చిత్తూరులోని అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్)లో నిర్వహించిన



క్లినికల్ మీటింగ్‌లో ఈ అంశంపై విస్తృత చర్చ జరిగింది. కమ్యూనిటీ మెడిసిన్ విభాగానికి చెందిన పీజీ విద్యార్థిని డాక్టర్ పద్మిని, బ్రెస్ట్ క్యాన్సర్ ఎంత ప్రమాదకర స్థితిలో ఉందో గణాంకాలతో వివరించారు. బ్రెస్ క్యాన్సర్ లక్షణాలు, ప్రమాద కారకాలు, స్క్రీనింగ్ విధానాలపై అవగాహన కల్పించారు. చిత్తూరు జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగనాథ్ బి.జి. మాట్లాడుతూ? దేశంలో మహిళల్లో అధికంగా కనిపిస్తున్న క్యాన్సర్ కేసుల్లో బ్రెస్ట్ క్యాన్సర్‌దే ప్రధాన వాటా అని తెలిపారు. ప్రతి ఏడాది సుమారు 85 వేల నుంచి 90 వేల వరకు కొత్త కేసులు నమోదవుతున్నాయని వెల్లడించారు. అవగాహన లోపం, అపోహలు, నిర్లక్ష్యం కారణంగా దాదాపు 60 శాతం మహిళలు మూడో, నాల్గో దశలో ఆసుపత్రులకు వస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం క్యాన్సర్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా స్క్రీనింగ్ పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నప్పటికీ మహిళలు ముందుకు రావడం లేదన్నారు. కేరళలో దాదాపు వంద శాతం మహిళలు స్క్రీనింగ్ పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ, చికిత్సకు అవసరమైన అన్ని ఆధునిక వసతులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగం చిత్తూరు పట్టణంలోని పలు కాలనీలను దత్తత తీసుకుని బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## టీటీడీకి బ్యాటరీ బగ్గీ విరాళం



తిరుమల, 2026 ఏప్రిల్ 15 కర్ణాటక రాష్ట్రం కోలార్ కు చెందిన హైడ్రోకార్ట్ టెక్నో సొల్యూషన్స్ సంస్థ ఎండీ గణేష్ జయవేల్ రూ.10 లక్షలు విలువైన బ్యాటరీ బగ్గీ వాహనాన్ని బుధవారం విరాళంగా అందించారు.ఈ మేరకు దాత శ్రీవారి ఆలయం ఎదురుగా వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తాళాలను పేష్కార్ రామకృష్ణకు అందజేశారు.

## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

## ములవాగులో ఉన్న ఇసుకను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పీ శ్రీనివాసులు







**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ ఏప్రిల్ -15** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ములవాగు ఇసుక రీచ్‌ను పట్టణ డీఎస్పీ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఇసుక తవ్వకాల విధానం,రవాణా అనుమతులు,రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు.

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ విధానం ద్వారానే ఇసుక సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. అక్రమంగా ఇసుక రవాణా చేయడం, అనధికారంగా నిల్వలు ఉంచడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు.ఇసుక రవాణాలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్కూర్‌లో EPL క్రికెట్ టోర్నమెంట్

### -- విజేతగా "ది డెక్కన్స్" జట్టు



హైదరాబాద్ ఏప్రిల్15ఎల్కూర్‌లో నిర్వహించిన EPL క్రికెట్ టోర్నమెంట్‌లో "ది డెక్కన్స్" (The Deccans) జట్టు అద్భుత ప్రదర్శనతో ఫైనల్‌కు చేరి, ప్రథమ స్థానం సాధించి కప్‌ను గెలుచుకుంది.



ఈ జట్టుకు డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ మద్దతు అందించగా, ఆ ప్రోత్సాహంతో జట్టు విజయం సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు.

యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతు ఇస్తామని వారు పేర్కొన్నారు.

విజేత జట్టు సభ్యులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**తీవ్రమైన ఎండల నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి**

**ముఖ్యమంత్రి చంద్ర బాబుకు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధంరెడ్డి శివశంకర్ రెడ్డి లేఖ**



అమరావతి ఏప్రిల్ 15 తీవ్రమైన ఎండల నేపథ్యంలో రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధంరెడ్డి శివశంకర్ రెడ్డి గారు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు చిన్నపిల్లలు, వృద్ధులు మరియు సాధారణ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు (పరీక్షలు మినహా) తాత్కాలికంగా సెలవులు ప్రకటించాలనే డిమాండ్‌ను ఆయన వ్యక్తం చేశారు.

అలాగే, ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలు తప్పనిసరి పరిస్థితులు తప్ప బయటికి రాకుండా ఉండడం, పగటి వేళల్లో ప్రయాణాలు తగ్గించడం, తగినంత నీరు మరియు ద్రవ పదార్థాలు తీసుకోవడం వంటి జాగ్రత్తలను పాటించాలని సూచించారు.

ఎండల తీవ్రత కారణంగా రోడ్లపై ప్రయాణాలు కూడా ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని, వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు మరియు వృద్ధుల విషయంలో కుటుంబ సభ్యులు మరింత జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.

ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఆయన కోరారు. వాతావరణ పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల సంక్షేమం కోసం ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సిద్ధంరెడ్డి శివశంకర్ రెడ్డి తెలిపారు.

# ఆర్టిసన్ ఔట్ సోర్సింగ్ సమ్మెకు బి ఆర్ ఎస్ సంఘిభావం




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 15 ఏప్రిల్ 2026**ఆర్టిసన్ ఔట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ కార్మికులు తమ సేవల రెగ్యులరైజేషన్, సమాన వేతనాలు మరియు అలవెన్సులు కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 19,000 మంది కార్మికులు తమ న్యాయ బద్ధ హక్కులు మరియు గౌరవం కోసం కొనసాగిస్తున్న నిరవధిక సమ్మె నేడు బుధవారం 8వ రోజుకు చేరుకుంది. ఇట్టి సమ్మెకు బి.ఆర్.ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నాము. ఈ సందర్భంగా బీ.ఆర్.ఎస్ పార్టీ మణికొండ నాయకులు నార్సింగి లోని టీ.జీ.ఎస్పీ.డీ.సీ.ఎల్ – డీ.ఈ (ఆపరేషన్స్) కార్యాలయాన్ని సందర్శించగా తెలిసిన విషయం ఏమనగా కొంతమంది కార్మికులకు గత 3 సంవత్సరాలుగా వేతనాలు చెల్లించడం లేదని పై పెచ్చు దౌర్జన్యంగా ఎస్మా (ఎసెన్షియల్ సర్వీసేస్ మెయిటైనెన్స్ యాక్ట్) ను ప్రయోగించడం వలన ప్రమాద బీమా ప్రయోజనాలను కోల్పోవడం జరిగినది అందుకు మానసిక వేదనలకు గురవుతున్నారు. అందుకు గాను స్థానిక పార్టీ నాయకులుగా తీవ్రముగా ఖండిస్తూ చేస్తున్న ప్రధాన డిమాండ్లు – ప్రభుత్వం తక్షణమేసమ్మె చేస్తున్న కార్మికులతో అర్థవంతమైన చర్చలు ప్రారంభించాలి. ఎస్మాను ఆలస్యం లేకుండా ఉపసంహరించు కోవాలి, ప్రమాద బీమా ప్రయోజనాలను వెంటనే పునరుద్ధరించాలి. న్యాయం మరియు సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఈ కార్మికుల నిజమైన సమస్యలను పట్టించు కోకపోవడం దురదృష్టకరం అందుకు గాను ప్రభుత్వం బాధ్యతా యుతంగా వ్యవహరించి, ఈ సమస్యను త్వరిత గతిన పరిష్కరించాలని డిమాండ్ చేసిన నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, షేక్ ఆరిఫ్, ఆరిఫ్ మొహమ్మద్, బొడ్డు శ్రీధర్, సుమ నళిని, దేవి ప్రియ, తిరుపతి తది తరులు.




# గర్గుల్ విద్యార్థిని కలిగోట వీణ ను అభినందించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** కామారెడ్డి జిల్లా బుధవారం కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కలిగోట వీణ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ గర్వకారణంగా నిలిచింది.
ఇటీవల రాంచీ, రాజగిర్‌లో నిర్వహించిన సబ్ జూనియర్ నేషనల్ హాకీ చాంపియన్‌షిప్‌లలో ఆమె అద్భుత ప్రదర్శనతో భారత జట్టుకు ఎంపికైంది. ఈ ఇండియన్ టీం క్యాంప్ ఏప్రిల్ 19 నుండి భోపాల్‌లోని ూ× సెంటర్‌లో నిర్వహించబడనుంది. ఇక్కడి నుంచే జపాన్‌లో జరగనున్న సబ్ జూనియర్ (ఖ–18) ఆసియా కప్‌కు భారత జట్టు కు ప్రాతినిధ్యం వహించనుంది.
అండర్ 18 ఇండియన్ టీం కి సెలెక్ట్ అయిన కలిగొట వీణ ను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం తన చాంబర్ లో అభినందించి, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.
జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.

# టేక్మాల్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**టేక్మాల్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో పలు రోడ్లు, అధ్వాన్న స్థితికి చేరుకుని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, సమస్యను గ్రామ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్,గ్రామపంచాయతీ కార్యవర్గసభ్యులుమరియు కాంగ్రెస్ నాయకులు కలిసి తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా,దృష్టికి తీసుకెళ్లారు,ప్రజల ఇబ్బందులను గమనించిన మంత్రి,తక్షణమే స్పందించి, సి.సి. రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేశారు ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసి టేక్మాల్ అభివృద్ధికి సహకరించిన మంత్రి దామోదర రాజ నర్సింహాకు, గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు,ఈ నేపథ్యంలో ఈరోజు బుధవారం, టేక్మాల్,వడ్ల గల్లీ,నాగులమ్మ గుడి నుండి, పాత పోస్ట్ ఆఫీస్ వరకు, సి.సి రోడ్డు నిర్మాణ పనులకు ఘనంగా శంకుస్థాపన చేశారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్, మరియు (డీఈపిఆర్) విల్సన్, హాజరై పనులను ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్, మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సుబేదార్ మణికిషన్, ఉప సర్పంచ్ ఎం. శంకరయ్య, మెదక్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మజ్హాహార్, మెదక్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆశీలి సాగర్, టేక్మాల్ మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, టేక్మాల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు బి. కిషోర్, వార్డు సభ్యులు నాగులపల్లి ప్రభావతి, భోగం శ్రీలత, ఏర్రోళ్ల అమృతరావు, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు, పిఆర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అనిల్, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,గ్రామాభివృద్ధి దిశగా మరిన్ని మౌలిక వసతుల పనులను త్వరలోనే చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు

# రేవంత్ రెడ్డి మీద కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయింది

జగిత్యాల కాంగ్రెస్ పార్టీ అనేది రేవంత్ రెడ్డి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మారింది. రేవంత్ రెడ్డి మీద కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆరోపించారు.
బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి ఖతం చేస్తున్నాడు. ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వట్లేదు. కేసీఆర్ నా వయసును గౌరవిస్తారు.. అన్న అని పిలుస్తారు. కేసీఆర్కు ప్రజలంటే గౌరవం.. నీలా కాదు రేవంత్ రెడ్డి . నేను బీఆర్ఎస్లో చేరడం అనేది ప్రజల కాంక్ష అని అన్నారు.

# సురక్షిత ప్రయాణమే కుటుంబానికి భరోసా.

## వాహన దారులు రోడ్ భద్రత నియమాలు తూ.చ. తప్పకుండా పాటించాలి.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 15 ఏటూరు నాగారం** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం ఏటూరు నాగారం మండల కేంద్రం లోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన “ అరైవ్ – అలైవ్ “ కార్యక్రమానికి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాలతో కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణం చేసి కుటుంబానికి భరోసా కల్పించాలని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్ భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం అదనపు ఎస్పీ మనన్ భట్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు జిల్లా కేంద్రంలో విద్యుత్ కార్మికుల సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 15 ములుగు** విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలి ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ములుగు జిల్లా కేంద్రంలో విద్యుత్ కార్మికులు సమ్మె చేస్తున్న కారణంగా వారికి మద్దతు తెలిపి వారి సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు. కెసిఆర్ గారి ప్రభుత్వం ఉన్నప్పుడు విద్యుత్ కార్మికులకు సరైన పద్ధతిలో చూసుకుందని ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీలు ఇచ్చి నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పైగా అధికారులతో బెదిరించి విధులలో చేరాలని లేకుంటే విధుల నుంచి తొలగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం బెదిరించడం సరైనది కాదని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యుత్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోరిక గోవింద నాయక్ తాటి కృష్ణ కొమరం ధనలక్ష్మి కాకులమర్రి ప్రదీప్ రావు బైక్ అని సాగర్ కోళ్ల వెంకన్న చిట్టి మల్ల సమ్మయ్య సిద్దం శెట్టిలక్ష్మణరావు తాడేపల్లి రఘు యలవర్తి శ్రీనివాస్ రావు బల్గురి నవీన్ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# హింధూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 15**ఏటూరునాగారం: మండల కేంద్రంలో ఈనెల 18వ తేదీన హింధూ ధర్మ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హింధూ సమ్మేళన ఐక్యచరణ సమితి అధ్యక్షుడు అలువాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని పలువురు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులకు ఆహ్వాన పత్రికలను కార్య నిర్వాహణ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న సాయంత్రం 4 గంటలకు శివాజీ జంక్షన్ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై రామాలయం ప్రాంగణంలో ఈ సమ్మేళన సభను నిర్వహించడం జరుగుతుంది. మండలంలోని అన్ని వర్గాల హిందు బాందవులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇందర్‌సింగ్, సమ్మయ్య, సాంబయ్య, దుర్గం దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి రోజు మద్యం షాపులు మూసివేయాలి




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:**గాంధీ జయంతి రోజు ఒక్కటే రోజు కాకుండా అంబేద్కర్ జయంతి రోజు కూడా మద్యం షాపులు మూసివేయాలి అక్టోబర్ 02 గాంధీ జయంతిసందర్భంగా మద్యంషాపులుమూసివేస్తారు ,మాంసం దుకాణాలు కూడా మూసివేస్తారు, అలాగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మద్యం షాపులు మూసివేయాలి, ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా షాపులకు పర్మిషన్ ఇస్తున్నారని, ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతిసారి ఇలానే జరిగితే షాపులపై దాడి చేస్తామని దళిత సంఘాలనాయకులు అంబేద్కర్ అభిమానులు, రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు......

# వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలి.

## వృద్ధులు, చిన్నపిల్లల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.


**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 15** ములుగు జిల్లాలో అధిక ఉష్ణోగ్రత నమోదు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బ బారిన పడకుండా పలు జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అవసరమైతే తప్ప ఎండలో బయటకు రాకూడదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్యలో ఎండ వేడిమి ఎక్కువగా ఉన్నందున దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళకూడదని అన్నారు.

అధిక ఉష్ణోగ్రతలో ,ప్రయాణాలు చేసినప్పుడు, పనుల నిమిత్తం వ్యవసాయ క్షేత్రానికి వెళ్లినప్పుడు అధిక ఉష్ణోగ్రత ప్రభావం వల్ల గుండె కొట్టుకోవడం, పల్స్ పెరగడం, ఊపిరితిత్తులు వేగంగా హెచ్చుతగ్గులతో కొట్టుకోవడం, లవణాలు, ఆక్సిజన్ మెదడుకు అందక పోవడం మూలంగా, మెదడు నరాలపై ప్రభావాన్ని చూపి, పిట్స్ , మూర్ఛ రావడం స్పృహ కోల్పోవడం, కోమాల్లోకి వెళ్లడం, అధిక జరం ,తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం ఒళ్ళు నొప్పులు రావడం లాంటివి సంభవించే అవకాశం ఉంటుందని,ఎండ ఎక్కువగా ఉన్న సమయాలలో తప్పనిసరిగా గొడుగు, కొంగువాలు, టోపీ లేదా రుమాలు తప్పనిసరిగా ఉపయోగించుకునేలా చూసుకోవాలని,త్రాగునీరు, నిమ్మరసం, కొబ్బరి నీళ్ళు వంటివి కూడా సేవించాలని అన్నారు. పలచటి మజ్జిగ, గ్లూకోజ్ నీరు మరియు చిటికెడు ఉప్పు, చెంచా చక్కెర ఒక గ్లాసు నీటిలో కలుపుకొని ఇంట్లోనే తయారు చేయబడిన ఓ.ఆర్.ఎస్. ద్రావణం త్రాగించినట్లయితే వడదెబ్బ నుండి త్వరగా ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. వడదెబ్బ తగిలిన వారిని చల్లని ప్రదేశంలో ఉంచేలా చూడాలని, శరీర ఉష్ణోగ్రత పెరుగుతూ ఉంటుంది కనుక సాధారణ ఉష్ణోగ్రత వచ్చే వరకు తడి గుడ్డతో తుడుస్తూ ఉండాలని, వడదెబ్బకు గురి అయిన వారు ప్రాథమిక చికిత్స అనంతరం సాధారణ స్థితికి రాకుంటే, శరీరంలో అధిక ఉష్ణోగ్రత నమోదై చెమట పట్టకపోవడం వాంతులు స్పృహ కోల్పోవడం ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని స్పష్టం చేశారు.గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యముతో ఉన్న వారు, వడ గాలులకు గురి కాకుండా కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

వడదెబ్బ జాగ్రత్తలపై టామ్ టామ్, మైక్ అనౌన్స్‌మెంట్ ద్వారా ప్రచారం చేయాలని, గ్రామ పంచాయతీ కార్యాలయంలో, కూడలిలో వడదెబ్బ తగలకుండా ఉండే జాగ్రత్తలను వివరించినట్లు వంటి బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.

ఆశా వర్కర్లు, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సమన్వయంతో తగిన పరిమాణంలో ఌ=ఌ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకునే విధంగా



చూసుకోవాలని సూచించారు.

గ్రామ పంచాయతీ సరిహద్దులో, ఎవెన్యూ ప్లాంటేషన్ మరియు రోడ్ల వెంబడి నాటిన మొక్కలు రోజుకు రెండు సార్లు పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాలని, పశువులకు మరియు జంతువులకు ఎండ, వేడి నుండి కాపాడుటకు తగు జాగ్రత్తలు తీసుకొనవలెను. వీటికి నీరు త్రాగుటకు తగిన సదుపాయాలు కల్పించాలని అన్నారు.

వేసవి కాలం దృష్ట్యా స్థానిక ప్రజలకు అన్ని గ్రామపంచాయతీలలో మండల కార్యాలయాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 15 ములుగు** ములుగు మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన రాయినిగూడెం కేంద్రంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని సిపిఎం. సీపీఐ ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ మంకిడి కృష్ణ లు జిల్లా కలెక్టర్ మరియు మంత్రి గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది.. ఈ సందర్భంగా రాయిని గూడెం రైతు వేదిక వద్ద మొక్కజొన్న రైతులతో మహాధర్నా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రవి గౌడ్ మంకిడి కృష్ణ లు మాట్లాడుతూ ఏజెన్సీలో వరితో పాటు మొక్కజొన్న కూడా సమానంగా పండించడం జరిగిందని గిట్టుబాటు ధర లేక మొక్కజొన్న రైతులు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని కావున రాయిని గూడెం కేంద్రంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తక్షణమే ఏర్పాట అయ్యేలా చూడాలని వారి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఆగబోయిన పోతయ్య

కల్తీ తిరుపతి.వట్టం సమ్మయ్య దెబ్బగట్ల స్వామి. దబగట్ల రామస్వామి. గట్టి నరసయ్య తవిటి సమ్మయ్య గొంది రవికుమార్.సాంబయ్య.ఇక ఎల్లార్ నారాయణ. వజ్జ సాంబయ్య. ఆగబోయిన రవి.వజ్జ నర్సయ్య.చెరుకుల పుల్లయ్య తో పాటు 20 మంది రైతులు పాల్గొన్నారు.

# పదవ తరగతి మూల్యాంకన కేంద్రం అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ




**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 15:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాలానగర్ పరిధిలో గల ఎన్ ఎస్ కె కె పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి సమాధాన పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి పాల్గొన్నారు.

తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ మూల్యాంకన ప్రక్రియ జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు మరియు ఉపాధ్యాయులకు పలు కీలక సూచనలు జారీ చేశారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, సమాధాన పత్రాల దిద్దుబాటులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎండ తీవ్రత దృష్ట్యా మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు అవసరమైన తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కూలర్లు వంటి కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశించిన గడువులోగా మూల్యాంకన ప్రక్రియను పూర్తి చేసి, ఫలితాల విడుదలకు సహకరించాలని కోరారు. వాల్యుయేషన్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, అనధికార వ్యక్తులు లోపలికి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యవేక్షణలో స్పాట్ క్యాంప్ ఆఫీసర్లు, సహాయక సిబ్బంది, విద్యాశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పసుపు రైతులు తిరగబడ్డారు

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయాన్ని పసుపు రైతులు ముట్టడించి, అందోళనకు దిగారు. ఆఫీసులోకి దూసుకు వెళ్లి ఫర్నిచర్ ధ్వంసం చేసారు. పాత పద్దతిలోనే పసుపు కొనాలని డిమాండ్ చేసారు. నాలుగు రోజుల కింద రూ.16 వేలకు కొన్నారని.. ఇప్పుడు రూ.8 వేలకు కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రైతుల దాడిలో కార్యాయలంలోని కుర్చీలు, ఇతర పర్నిచర్ ధ్వంసం అయ్యాయి.

# కొమురయ్యకు 'దళితరత్న' పురస్కారం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 15 ములుగు** ములుగు జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త ఎనగందుల కొమురయ్య కు 'దళిత రత్న' అవార్డు లభించింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ ద్వారా ములుగు డివిజన్ అధ్యక్షుడిగా 2016లో కొత్త జిల్లాలు ఏర్పడిన అనంతరం భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షుడిగా, 2017లో నూతన జిల్లాగా ఏర్పడిన ములుగు జిల్లా అధ్యక్షుడిగా దళితులు,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు రావడంతో ములుగులో ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కో చైర్మన్ లు దొమ్మాటి సుదర్శన్ బాబు, అల్లిబిల్లి మహేందర్ ల చేతిలో మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దుర్మార్టి సుదర్శన్ బాబు ఈ గౌరవాన్ని కల్పించారు. తన చేసిన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులకు షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ నాయకులు సీనపల్లి కొమరయ్య, మనోహర్, రాష్ట్ర నాయకులు ఎర్ర చంద్రమౌళి లకు అవార్డు గ్రహీత ఎనగందుల కొమురయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించండి

## వేసవిలో ఆరోగ్య రక్షణకు సమగ్ర మార్గదర్శకాలు విడుదల

### జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 15:**రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా వడదెబ్బ తగలకుండా, వడగాలుల లో తీసుకోవలసిన నివారణ చర్యలకు సంబంధించి చేయవలసినవి మరియు చేయకూడని వాటి పై సూచనలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో జారీ చేసారు. ఇట్టి అంశాలను జిల్లా ప్రజలు తెలుసుకొని తదనుగుణంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

చేయవలసినవి:

సాధ్యమైనంత వరకు ఇంట్లోనే ఉండాలన్నారు. ఉల్లిపాయ సలాడ్ మరియు ఉప్పు, జీలకర్రతో కూడిన పచ్చి మామిడి వంటి సాంప్రదాయ నివారణలు వడదెబ్బను నివారించగలవని సూచించారు. పిల్లలను లేదా పెంపుడు జంతువులను మూసి ఉన్న వాహనంలో ఎప్పుడూ ఒంటరిగా వదిలిపెట్టవద్దని, ఫ్యాన్లను వాడుతూ, తరచుగా చల్లటి నీటితో స్నానం చేయాలని సూచించారు.మీ ఇంటికి లేదా కార్యాలయానికి వచ్చే అమ్మకందారులకు మరియు డెలివరీ చేసేవారికి నీటిని అందించాలని, ప్రజా రవాణాను, కార్-పూలింగ్‌ను ఉపయోగించాలని, తద్వారా భూతాపాన్ని, వేడిని తగ్గించడానికి సహాయపడుతుందని వివంచారు. ఎండు ఆకులు, వ్యవసాయ వ్యర్థాలు మరియు చెత్తను కాల్చవద్దని సూచించారు. జలాశయాలను సంరక్షించండి వర్షపు నీటిని సేకరించే పద్ధతులను పాటించాలన్నారు. మీకు తల తిరుగుతున్నట్లు అనిపించినా లేదా అనారోగ్యంగా ఉన్నా, వెంటనే వైద్యుడిని కలవాలని లేదా మిమ్మల్ని వెంటనే వైద్యుడి వద్దకు తీసుకువెళ్ళమని ఎవరికైనా తెలపాలని సూచించారు. రేడియో వినండి, టీవీ చూడండి; స్థానిక వాతావరణ వార్తల కోసం వార్తాపత్రిక చదవండి మరియు టి-వెదర్ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి.

దాహం వేయకపోయినా కూడా, తగినంత నీరు త్రాగుతూ ఉండాలని, మూర్ఛ వ్యాధి లేదా గుండె, మూత్రపిండాలు లేదా కాలేయ వ్యాధులు ఉండి, ద్రవపదార్థాల పరిమితి గల ఆహారం




తీసుకుంటున్నవారు, లేదా శరీరంలో ద్రవాలు నిలిచిపోయే సమస్య ఉన్నవారు, ద్రవపదార్థాలు తీసుకోవడం పెంచే ముందు వైద్యుడిని సంప్రదించాలని సూచించారు.

శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా ఉంచుకోవడానికి ఓఆర్ఎస్ (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్), లస్సీ, తోరణి (బియ్యం నీరు), నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీరు మొదలైన ఇంట్లో తయారుచేసిన పానీయాలను తీసుకోవాలన్నారు.తేలికైన, లేత రంగు, వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలన్నారు.

బయట ఉన్నట్లయితే, మీ తలను గుడ్డ, టోపీ లేదా గొడుగు తో కప్పి ఉండేలా చూసుకొవాలని, మీ కళ్ళను రక్షించుకోవడానికి సన్ గ్లాసెస్, మీ చర్మాన్ని రక్షించుకోవడానికి సన్‌స్క్రీన్ ఉపయోగించాలన్నారు.

చేయకూడనివి:

ముఖ్యంగా మధ్యాహ్నం 12:00 గంటల నుండి 3:00 గంటల మధ్యలో ఎండ తగిలే ప్రదేశాలలోకి వెళ్లకూడదని, మధ్యాహ్నం బయట ఉన్నప్పుడు శ్రమతో కూడిన కార్యకలాపాలను నివారించాలని, కాళ్లకు చెప్పులు లేకుండా బయటకు వెళ్లవద్దని సూచించారు. ఎండ ఎక్కువగా సమయాల్లో వంట చేయడం మానుకోవాలని, వంట చేసే ప్రదేశానికి తగినంత గాలి వచ్చేలా తలుపులు, కిటికీలు తెరిచి ఉంచాలని పేర్కొన్నారు. శరీరాన్ని నిర్జలీకరణం చేసే మద్యం, టీ, కాఫీ మరియు కార్బోనేటెడ్ శీతల పానీయాలకు దూరంగా ఉండాలని, గర్భిణీ స్త్రీలు మరియు అనారోగ్య సమస్యలు ఉన్న ఉద్యోగులపై అదనపు శ్రద్ధ వహించాలని సూచించారు. శరీరాన్ని నిర్జలీకరణం చేసే మద్యం, టీ, కాఫీ మరియు కార్బోనేటెడ్ శీతల పానీయాలకు దూరంగా ఉండాలని, అధిక ప్రోటీన్, ఉప్పు, కారం మరియు నూనెతో కూడిన ఆహారాన్ని తీసుకోకూడదని వివరించారు.

కంప్యూటర్లు లేదా గృహోపకరణాల వలె అనవసరమైన వేడిని ఉత్పత్తి చేయగల ప్రకాశవంతమైన లైట్ బల్బులను ఉపయోగించకూడదని సూచించారు.

పై విషయాలను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం నెలకొన్న వేసవి కాలంలో ఎలాంటి విపత్తులు సంభవించకుండా నివారించడానికి అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ వివరించారు.

# మహమ్మద్ జావేద్ మృతి పట్ల మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి

## నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయామని ప్రకటన



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజాబలం)** ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ దుర్మరణం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు సూర్యాపేట జిల్లా మోతే వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశారని మంత్రి కొనియాడారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడు జావేద్ అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని మంత్రి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు

# చదువు ద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుంది ::

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 15**
ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ఆకుల వారి గణపురం ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహంలోని గదులను, వంట శాలను, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో వసతి గృహ నిర్వహణ, అధికారుల తీరును, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు, పరిశుభ్రత, ఆహార నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రతి గదిని పరిశీలిస్తూ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు సక్రమంగా పనిచేస్తూ విద్యార్థులకు తగిన వెలుతురు అందేలా చూడాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అలాగే డోర్లు, కిటికీలు బాగుండేలా చూసుకోవాలని , మూత్రశాలలు (టాయిలెట్లు) పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. డైనింగ్ హాల్‌ను పరిశీలించిన ఆయన, భోజనశాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా తరచుగా శుభ్రపరచాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించాలన్నారు. స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఆహార పదార్థాల నిల్వ, నాణ్యతపై ప్రశ్నలు అడిగి, సరైన విధంగా నిర్వహణ ఉండాలని తెలిపారు. వంటగదిలో తయారవుతున్న భోజనాన్ని పరిశీలించి, ఎలా వండుతున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు పట్టికను కూడా పరిశీలించి, వారి ఆరోగ్యం, వసతి పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు.



నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదుల నిర్మాణ పనులను అత్యంత నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పేదరికం నుంచి బయటపడటానికి విద్య ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించానని గుర్తు చేశారు. పట్టుదలతో చదివితేనే సమాజంలో గౌరవప్రదమైన స్థానానికి చేరుకోవడమే కాకుండా, మరో పదిమందికి సహాయం చేయగలిగే సామర్థ్యం వస్తుందని తెలిపారు.

పాఠశాల ఆవరణలో క్రీడా వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. విద్యార్థులు ఒకరికొకరు తోడుగా ఉంటూ, చక్కగా చదువుకుని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిడి జనార్ధన్, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏప్రిల్ 15 మంగపేటఏప్రిల్ 27వ తేదీ సోమవారం నుంచి మే 5వ తేదీ మంగళవారం వరకు తొమ్మిది రోజుల పాటు జరిగే మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.

బుధవారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్రస్థాయిలో పరిశీలించి, బ్రహ్మోత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాల జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది.అన్ని శాఖల అధికారులు, సమన్వయంతో పనిచేసి భక్తులకు స్వామి వారి దర్శనం సులభతరం చేయాలి అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల కోసం క్యూ లైన్లలో నిరంతరం మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఆలయ పరిసరాల్లో, స్నానపు ఘాట్ల వద్ద పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవాలు ముగిసే వరకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపాలని, వాహనాల పార్కింగ్ విషయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు అందించే ప్రసాదం నాణ్యతగా ఉండాలని, అన్నదాన కార్యక్రమాల వద్ద తోపులాట జరగకుండా క్రమశిక్షణతో కూడిన ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీకి సూచించారు.

ఉత్సవాల సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని, ఆలయ వీధుల్లో విద్యుత్ దీపాల అలంకరణ మెరుగ్గా ఉండాలని అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఫైర్ ఇంజన్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో వీరస్వామి, డిపిఓ వెంకయ్య, ఆర్డబ్ల్యూఎస్ మాణిక్యరావు, పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్, డి ఎం హెచ్ ఓ గోపాలరావు, డి.ఎస్.పి కిషోర్, అగ్నిమాపక సిబ్బంది, ఆలయ పూజారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయం

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి




**ప్రజాబలం ప్రతినిధి హనుమకొండ జిల్లా ఏప్రిల్ 15:**జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,కేజీబీవీలు, మోడల్ కళాశాలలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పేర్కొన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో మెరిట్ మార్కులు సాధించిన జిల్లాలోని కేజీబీవీలు,మోడల్ స్కూల్ ఌ కళాశాలలు,ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ చదువు ప్రస్థానం,సాధించిన విజయాల గురించి, భవిష్యత్ లక్ష్యాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సమగ్ర సౌకర్యాలు, ప్రోత్సాహక చర్యలు,తల్లిదండ్రులు,అధ్యాపకుల సమిష్టి కృషి వల్లే విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగారని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించడం ఆనందదాయకమన్నారు. రాబోయే జేఈఈ,నీట్ వంటి పోటీ పరీక్షలకు సమగ్రంగా సన్నద్ధమై, అక్కడ కూడా ఉత్తమ ర్యాంకులు సాధించాలని సూచించారు.



విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలని, యూపీఎస్సీ, గ్రూప్స్ వంటి ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని, స్పష్టమైన లక్ష్యంతో కష్టపడితే విజయం సాధ్యమని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ విద్యార్థులు ప్రైవేట్‌కు దీటుగా ప్రతిభ చాటడం గర్వకారణమన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు.తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో కృషి చేస్తారని, వారి ఆశలను నెరవేర్చే దిశగా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు 990కి పైగా మార్కులు సాధించడం విశేషమని,ఇది గర్వించదగిన విషయం అని అన్నారు. స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే ప్రతి విద్యార్థి విజయాన్ని సాధించగలడని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లాకు చెందిన 36 మంది మెరిట్ విద్యార్థులను జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. సంబంధిత కళాశాలల అధ్యాపకులను కూడా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గోపాల్,జిల్లా విద్యా శాఖ అధికారి ఎల్.వి.గిరిరాజ్ గౌడ్,జీసీడీవో సునీత,వివిధ కళాశాలల అధ్యాపకులు,మెరిట్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించండి సుఖ ప్రయాణం చేయండి మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ రవుఫ్.




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 15(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి ఎస్సై రవుఫ్ఆధ్వర్యంలో నేడు స్థానిక గిరిజన పాఠశాలలో రోడ్డు ప్రమాదాల నివారణ మరియు ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ముఖ్య అంశాలుఅవగాహన సదస్సు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ధరించాలని పోలీసులు విద్యార్థులకు వివరించారు. చిన్న వయసులోనే విద్యార్థులు ఈ విషయాలపై అవగాహన కలిగి ఉంటే, తమ కుటుంబ సభ్యులను కూడా చైతన్యపరచవచ్చని పేర్కొన్నారు.విద్యార్థులకు పరీక్ష అవగాహన సదస్సు అనంతరం, రోడ్డు ప్రమాదాలు మరియు హెల్మెట్ ప్రాధాన్యతపై విద్యార్థులకు ఒక చిన్న పరీక్ష నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు,బారికేడ్ల వితరణసామాజిక బాధ్యతలో భాగంగా, లివివేకానంద పాఠశాల యాజమాన్యం సిరిపురం గ్రామం వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రెండు బారికేడ్లను స్పాన్సర్ చేశారు. ఈ బారికేడ్లను మర్పల్లి పోలీసులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మర్పల్లి పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి సహకారం అవసరమని తెలిపారు. సిరిపురం గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఈ బారికేడ్లు ప్రమాదాల నివారణకు తోడ్పడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వివేకానంద పాఠశాల ప్రతినిధులు మరియు ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాల సదనం బాలికలు బాగా చదువుకోవాలి

## బాల సదనంలోని బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**ప్రజాబలం ప్రతినిధి హనుమకొండ జిల్లా ఏప్రిల్ 15:**బాలికల భవిష్యత్తు బలంగా ఉండాలంటే విద్యే ప్రధాన ఆధారం అని,బాల సదనంలో ఉన్న ప్రతి విద్యార్థిని మంచి లక్ష్యాలతో కృషి చేస్తూ బాగా చదువుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు.బుధవారం హనుమకొండ సుబేదారిలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల బాల సదనాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ నివసిస్తూ వివిధ విద్యాసంస్థల్లో చదువుతున్న బాలికలతో ఆత్మీయంగా మాట్లాడి వారి విద్యాభ్యాసం,వసతి,ఆహారం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.బాల సదనంలో ఉన్న విద్యార్థినుల సంఖ్య, వారు అభ్యసిస్తున్న కోర్సులు, వంటశాల నిర్వహణ,ఆహార నాణ్యతపై విద్యార్థినులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం వంటగదిని పరిశీలించి,భోజన నాణ్యతను పరీక్షించారు.వేసవి సెలవుల్లో బాలికల హాజరు, దత్తత ప్రక్రియలపై జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ మరియు సూపరింటెండెంట్ కళ్యాణి నుంచి వివరాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల సదనంలోని బాలికల పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని,వారికి ఉత్తమ సంరక్షణ,విద్యా అవకాశాలు కల్పించాలని ఆదేశించారు. దత్తతకు సంబంధించిన దరఖాస్తులు వచ్చిన పక్షంలో, బాలికల గార్డియన్ సమ్మతితో పారదర్శకంగా,వేగవంతంగా చర్యలు చేపట్టాలని సూచించారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి, ఉన్నత స్థాయికి చేరుకునేలా కృషి చేయాలని ప్రోత్సహించారు.ఇద్దరు విద్యార్థినులు జనరల్ నర్సింగ్ కోర్సులో ప్రవేశం పొందేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా సంక్షేమ అధికారి వివరించగా, కలెక్టర్ వారికి అభినందించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎం.కళ్యాణి,జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్‌చార్జి ఎస్. ప్రవీణ్ కుమార్,ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం.మౌనిక,కౌన్సిలర్లు త్రివేణి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com